TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం జూలై 7,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.


ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం జూలై 7,2024 పేజీలు :8 వెల :రూ 6/-









# కలిసి నడుద్దాం

## ప్రగతి బాటలో పయనిద్దాం

### మంత్రులు అధికారులతో రెండు కమిటీలు

### ఐదు గ్రామాలు వెనక్కి... చంద్రబాబు సుముఖత

### డ్రగ్స్ పై ఉమ్మడి పోరు కొనసాగిద్దాం

.ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు, మంత్రులతో రెండు కమిటీల ఏర్పాటు
.తొలుత వాటి పరిధిలో చర్చలు
.పరిష్కారం కానివి సీఎంల వద్దకు
.నిర్ణీత వ్యవధిలో సమస్యల పరిష్కారం
.డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడి కృషి
.సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు భేటీలో నిర్ణయం
.రెండు గంటలపాటు చర్చలు



'అక్షర విజేత తెలంగాణ స్టేట్

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాలను నిర్ణీత వ్యవధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇద్దరు సీఎంలు అభిప్రాయపడ్డారు. పెండింగ్ సమస్యలను మూడంచెల విధానంలో పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముగ్గురేసి అధికారులతో ఒక కమిటీ, రెండు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా పరిష్కారమవని వాటిపై ఇద్దరు సీఎంల సమక్షంలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులను అధికారికంగా ఇచ్చిపుచ్చుకున్నారు.

**సుహృద్భావ వాతావరణంలో..**

ఇరు రాష్ట్రాల సీఎంల రాకతో ప్రజాభవన్ సందడిగా మారింది. భేటీ సందర్భంగా ఇద్దరు సీఎంలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. మిగతా 2 పేజీలో

# మూడు దశల్లో పరిష్కారాలు





'అక్షర విజేత తెలంగాణ స్టేట్

విభజన చట్టంలోని పెండింగు సమస్యలకు కమిటీల ద్వారా పరిష్కారమార్గాలను అన్వేషిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు తెలిపారు. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసిన అనంతరం భేటీ వివరాలను వారిద్దరు ఇతర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దుర్గేశ్, బీసీ జనార్ధన్‌రెడ్డిలతో కలిసి వెల్లడించారు. "గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో లోతుగా చర్చించాం. సమస్యలన్నింటికీ మొదటి సమావేశంలోనే పరిష్కారం దొరుకుతుందని మేం భావించలేదు. వాటిని కొలిక్కి తెచ్చేందుకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అందుకే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూలంకషంగా చర్చించిన అనంతరం ఒక నిర్ణయానికి వచ్చాం. సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో పరిష్కారం చూపాలని నిర్ణయించాం. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని రెండు వారాల్లో వేయాలని నిర్ణయించాం. వీరిస్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీ వేయాలని తీర్మానించాం. మంత్రుల స్థాయిలో పరిష్కారం కనుగొన్న సమస్యలకు ముఖ్యమంత్రులు ఆమోదం తెలుపుతారు. మంత్రుల స్థాయిలో తేలని వాటికి ఇద్దరు ముఖ్యమంత్రులు పరిష్కారమార్గాలు కనుగొంటారు. డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడిగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం. వీటితోపాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై కలిసి పని చేయాలని నిర్ణయించాం. యాంటీ నార్కోటిక్స్ అంశంపై తెలంగాణ ప్రభుత్వం అడిషనల్ డీజీ స్థాయి అధికారితో ప్రతిష్ఠాత్మకంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. సైబర్ నేరాలకు సంబంధించి సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మహమ్మారుల నుంచి ప్రజలను కాపాడుకునేందుకు అడిషనల్ డీజీ స్థాయిలో రెండు రాష్ట్రాల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి, సమన్వయంతో పనిచేస్తాం" అని భట్టి వివరించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య సమావేశం జరిగిన ఈ రోజు తెలుగుజాతి హర్షించే శుభదినమని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వర్ణించారు. "విభజన సమస్యల పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం శుభపరిణామం. భేటీలో రెండు రాష్ట్రాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలపైనా కూలంకషంగా చర్చ జరిగింది. ఏపీలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించాం. ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల పరిష్కారంతోపాటు రానున్న రోజుల్లో ఇరురాష్ట్రాల మధ్య మంచి వాతావరణం ఏర్పడటానికి ఈ సమావేశం దోహదం చేస్తుంది. సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాలను అరికట్టి, తెలుగుజాతిని కాపాడతాం' అని పేర్కొన్నారు. మిగతా 2 పేజీలో

# కాంగ్రెస్‌లో చేరిన భారాస గద్వాల ఎమ్మెల్యే

## త్వరలో మరికొందరు!



'అక్షర విజేత తెలంగాణ స్టేట్

భారాస గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వచ్చారు. సీఎం ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అలంపూర్, గద్వాలలో భారాస నెగ్గగా మిగిలిన 12 చోట్ల కాంగ్రెస్ గెలిచింది. ఇప్పుడు గద్వాల ఎమ్మెల్యే హస్తం గూటికి చేరడంతో ఇక అలంపూర్‌లో తప్ప మిగిలిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులే ఉన్నట్లవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చడంతో పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కాగా.. రాష్ట్రంలో త్వరలో మరికొందరు భారాస ఎమ్మెల్యేలు చేరతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ నెలాఖరులో మిగతా 2 పేజీలో



అక్షర విజేత NEWS నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
ఆదివారం జూలై 7,2024

# విభజన సమస్యల పరిష్కారానికి మూడంచెల విధానం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ప్రజాభవన్‌లో శనివారం చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాలను నిర్ణీత వ్యవధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇద్దరు సీఎంలు అభిప్రాయపడ్డారు. పెండింగ్ సమస్యలను మూడంచెల విధానంలో పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముగ్గురేసి అధికారులతో ఒక కమిటీ, రెండు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా పరిష్కారమవని వాటిపై ఇద్దరు సీఎంల సమక్షంలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులను అధికారికంగా ఇచ్చిపుచ్చుకున్నారు.

**సుహృద్భావ వాతావరణంలో..**

ఇరు రాష్ట్రాల సీఎంల రాకతో ప్రజాభవన్ సందడిగా మారింది. భేటీ సందర్భంగా ఇద్దరు సీఎంలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తమ మంత్రులు, అధికారులను పరిచయం చేయగా.. చంద్రబాబునాయుడు ఏపీ మంత్రులు, అధికారులను పరిచయం చేశారు. అనంతరం దాదాపు రెండు గంటలపాటు సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది. త్వరలోనే సీఎస్‌లు, ఉన్నతాధికారులతో ఏర్పాటయ్యే కమిటీలు అన్ని అంశాలను చర్చించి పరిష్కారం కనుగొంటుంది. అక్కడ పరిష్కారమవని అంశాలపై మంత్రుల కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. ఈ రెండంచెల్లో అంగీకారం కుదిరిన అంశాలకు ఇద్దరు సీఎంలు ఆమోదముద్ర వేయాలని నిర్ణయించారు. అధికారులు, మంత్రుల కమిటీల్లో తేలని అంశాలను ముఖ్యమంత్రుల వద్ద చర్చించి పరిష్కారం కనుగొనాలని అంగీకారానికి వచ్చారు. అలాగే మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై ఉమ్మడిగా యుద్ధం చేయాలని ఇద్దరు సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమలు, రవాణా శాఖల మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, తెలంగాణ సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు శాంతికుమారి, నీరబ్‌కుమార్ ప్రసాద్, ఇరు రాష్ట్రాల అధికారులు రామకృష్ణారావు, రఘునందన్‌రావు, కృష్ణభాస్కర్, కార్తికేయ మిశ్ర, జానకి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబుకు సాదర స్వాగతం**

నిర్ణయించిన సమయానికి ముందే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌కు చేరుకున్నారు. ఆయన సాయంత్రం 5.47 గంటలకు రాగా, తర్వాత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చారు. ఆరు గంటలకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఆయనకు రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. భట్టి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సైతం చంద్రబాబుకు పుష్పగుచ్ఛాలు అందించారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశంలో తొలుత చంద్రబాబును శాలువాతో సత్కరించిన రేవంత్... ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచించిన 'నా గొడవ' పుస్తకాన్ని బహూకరించారు. చంద్రబాబు సైతం రేవంత్, భట్టి విక్రమార్కలను శాలువాలతో సత్కరించి, వేంకటేశ్వరస్వామి ప్రతిమలను అందజేశారు.

**అంశాలవారీగా చొరవ తీసుకున్న సీఎంలు**

పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు... అధికారుల సూచనలను తీసుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు సీఎంలు అంశాలవారీగా చొరవ తీసుకుని, న్యాయపరమైన చిక్కులపైనా చర్చించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇరురాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై తమ పరిధిలో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. అధికారులు అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇరురాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై తమ పరిధిలో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. అధికారులు తొలుత... విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల తొలుత... విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల ఆస్తుల విభజన, ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశం, విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు, 15 ఎయిడెడ్ ప్రాజెక్టుల రుణ పంపకాలు, రెండు రాష్ట్రాల స్థానికత కలిగిన ఉద్యోగుల మార్పిడికి సంబంధించిన అంశాలను వివరించారు. ఆయా అంశాలపై ఇద్దరు సీఎంలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అన్నింటిపైనా విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయానికి రావాలని సూచించారు. సీఎస్‌లు, మంత్రుల కమిటీల పరిధిలో పరిష్కారం దొరకని వాటిపై తమ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రెండు నుంచి మూడు వారాల వ్యవధిలో సీఎస్‌ల ఉన్నతస్థాయి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు.

**ఆ ఐదు విలీన పంచాయతీలు మాకే ఇవ్వాలి**

నీటిపారుదల అంశాలపై చర్చ సందర్భంగా తెలంగాణ నుంచి ఏపీలో కలిపిన ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నం, పిచుకలపాడు గ్రామ పంచాయతీలను తమకు తిరిగివ్వాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. దీనిపై ఏపీ అధికారులు స్పందిస్తూ... ఒక రాష్ట్రంలోని గ్రామాలను వేరే రాష్ట్రంలో కలపాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉమ్మడిగా ప్రయత్నించాలని, ఎగువ రాష్ట్రాలతో నీటి వాటాలపై కలిసి పోరాడేలా ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు.

**భవనాలు కావాలి: ఏపీ**
**స్థలమే ఇస్తాం: తెలంగాణ**

చర్చ సందర్భంగా హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు కావాలని ఏపీ అధికారులు కోరారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి నిరాకరించినట్లు తెలిసింది. తెలంగాణ అవసరాల దృష్ట్యా హైదరాబాద్‌లో స్థిరాస్తులు ఇచ్చే పరిస్థితి లేదని, ఏపీ ప్రభుత్వం తరఫున దరఖాస్తు చేసుకుంటే స్థలం కేటాయిస్తామని, అందులో దిల్లీలోని ఏపీభవన్ తరహాలో భవనాలు నిర్మించుకోవాలని రేవంత్ సూచించారు.

**ప్రజలకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం సమస్యలు పెండింగులో ఉండడం వల్ల తెలంగాణకు ఇబ్బందులున్నాయి. ఏపీకి కూడా ఇది సమస్యగా ఉంది. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు చర్చల ద్వారా పరిష్కరించుకుందామని లేఖ రాయడం ఆనందం కలిగించింది. దానికి వెంటనే అంగీకారం తెలిపాను. ప్రపంచంలో చర్చలతో పరిష్కారం కానిదేదీ ఉండదు. ఆ దిశగా కలిసి నడుద్దాం. రెండు రాష్ట్రాల ప్రజలకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకుందాం. కృష్ణా నీటి పంపకాలపై కేంద్రంతో మాట్లాడుదాం.

**రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి**

**సెంటిమెంట్‌ను గౌరవించేలా నడుద్దాం**

గతంలో నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను. ఇప్పుడు కూడా రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. ఇందుకోసం నా వంతు సహకారం అందిస్తా. రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు చాలా సున్నితమైనవి. వారి సెంటిమెంట్‌ను గౌరవించేలా నడుచుకుందాం. అప్పుడు ఇరు రాష్ట్రాల ప్రజలు మనల్ని గౌరవిస్తారు. ఏపీ, తెలంగాణలకు తప్పకుండా మంచి జరుగుతుంది.

**చంద్రబాబు, ఏపీ ముఖ్యమంత్రి**

డగ్స్ సమస్య రెండు రాష్ట్రాలనూ వేధిస్తోంది. మరో పంజాబ్‌లా మారకముందే దాన్ని కట్టడి చేద్దాం. మాదకద్రవ్యాల రహితంగా మార్చితే దేశంలోనే రెండు రాష్ట్రాలను ఆదర్శంగా నిలపవచ్చు.

**రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి**

డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఇరు రాష్ట్రాలు కృషి చేయాలి. ఇప్పటికే మేం ఉప సంఘాన్ని ఏర్పాటు చేశాం. ప్రత్యేకాధికారిని నియమించి ఉక్కుపాదం మోపుతున్నాం.డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఇరు రాష్ట్రాలు కృషి చేయాలి. ఇప్పటికే మేం ఉప సంఘాన్ని ఏర్పాటు చేశాం. ప్రత్యేకాధికారిని నియమించి ఉక్కుపాదం మోపుతున్నాం.

# కమిటీల ద్వారా పరిష్కారం




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

విభజన చట్టంలోని పెండింగు సమస్యలకు కమిటీల ద్వారా పరిష్కారమార్గాలను అన్వేషిస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు తెలిపారు. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసిన అనంతరం భేటీ వివరాలను వారిద్దరు ఇతర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దుర్గేశ్, బీసీ జనార్దన్‌రెడ్డిలతో కలిసి వెల్లడించారు. "గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో లోతుగా చర్చించాం. సమస్యలన్నింటికీ మొదటి సమావేశంలోనే పరిష్కారం దొరుకుతుందని మేం భావించలేదు. వాటిని కొలిక్కి తెచ్చేందుకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అందుకే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూలంకషంగా చర్చించిన అనంతరం ఒక నిర్ణయానికి వచ్చాం. సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో పరిష్కారం చూపాలని నిర్ణయించాం. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని రెండు వారాల్లో వేయాలని నిర్ణయించాం. వీరిస్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీ వేయాలని తీర్మానించాం. మంత్రుల స్థాయిలో పరిష్కారం కనుగొన్న సమస్యలకు ముఖ్యమంత్రులు ఆమోదం తెలుపుతారు. మంత్రుల స్థాయిలో తేలని వాటికి ఇద్దరు ముఖ్యమంత్రులు పరిష్కారమార్గాలు కనుగొంటారు. డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడిగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం. వీటితోపాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై కలిసి పని చేయాలని నిర్ణయించాం. యాంటీ నార్కోటిక్స్ అంశంపై తెలంగాణ ప్రభుత్వం అడిషనల్ డీజీ స్థాయి అధికారితో ప్రతిష్ఠాత్మకంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. సైబర్ నేరాలకు సంబంధించి సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మహమ్మారుల నుంచి ప్రజలను కాపాడుకునేందుకు అడిషనల్ డీజీ స్థాయిలో రెండు రాష్ట్రాల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి, సమన్వయంతో పనిచేస్తాం" అని భట్టి వివరించారు.

**ఇది తెలుగుజాతి హర్షించే రోజు: అనగాని సత్యప్రసాద్**


ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య సమావేశం జరిగిన ఈ రోజు తెలుగుజాతి హర్షించే శుభదినమని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వర్ణించారు. "విభజన సమస్యల పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం శుభపరిణామం. భేటీలో రెండు రాష్ట్రాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలపైనా కూలంకషంగా చర్చ జరిగింది. ఏపీలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించాం. ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల పరిష్కారంతోపాటు రానున్న రోజుల్లో ఇరురాష్ట్రాల మధ్య మంచి వాతావరణం ఏర్పడటానికి ఈ సమావేశం దోహదం చేస్తుంది. సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాలను అరికట్టి, తెలుగుజాతిని కాపాడతాం' అని పేర్కొన్నారు.

పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం శుభపరిణామం. భేటీలో రెండు రాష్ట్రాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలపైనా కూలంకషంగా చర్చ జరిగింది. ఏపీలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించాం. ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల పరిష్కారంతోపాటు రానున్న రోజుల్లో ఇరురాష్ట్రాల మధ్య మంచి వాతావరణం ఏర్పడటానికి ఈ సమావేశం దోహదం చేస్తుంది. సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాలను అరికట్టి, తెలుగుజాతిని కాపాడతాం' అని పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన భారాస గద్వాల ఎమ్మెల్యే

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



భారాస గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వచ్చారు. సీఎం ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అలంపూర్, గద్వాలలో భారాస నెగ్గగా మిగిలిన 12 చోట్ల కాంగ్రెస్ గెలిచింది. ఇప్పుడు గద్వాల ఎమ్మెల్యే హస్తం గూటికి చేరడంతో ఇక అలంపూర్‌లో తప్ప మిగిలిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులే ఉన్నట్లవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చడంతో పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కాగా.. రాష్ట్రంలో త్వరలో మరికొందరు భారాస ఎమ్మెల్యేలు చేరతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ నెలాఖరులో శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యేలోగానే చేరికలు ఉండే అవకాశాలున్నాయని నేతలు చెపుతున్నారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కొందరు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ వారు అంతర్గత చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. వారు పార్టీలో చేరడానికి సుముఖంగా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వివరించారు.




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూలై 7,2024

## చింతలపూడి విద్యుత్ శాఖ అధికారులకు, నగర పంచాయతీ అధికారులకు బట్టు వారి గూడెం గ్రామ ప్రజల వినతి.





అక్షర విజేత:చింతలపూడి
చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని బట్టువారిగూడెం గ్రామంలో నగర పంచాయతీ ఆధీనంలో గల మంచినీటి మోటారు స్టార్టర్ బోర్డు నకు ఏ విధమైన రక్షణ లేకపోవడంతో వర్షములకు తడిచి తరచూ మరమ్మత్తులకు గురవుతుంది. మరమ్మత్తుల సమయంలో గ్రామ ప్రజలకు నీటి సరఫరా విషయంలో అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ మీటరు కూడా చెట్టుకి చిన్న వైర్ తో వేలాడదీసి ప్రమాదకరంగా ఉంది . అలాగే ఈ స్టార్టర్ బోర్డుకు విద్యుత్ మీటరుకు కలిపి శాశ్వతముగా ఒక చిన్న షెడ్డు నిర్మించినట్లయితే ప్రమాదం లేకుండా ఉంటుందని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు. అదే దారిలో వ్యవసాయ పనులకు వెళ్ళువారు, పచ్చ గడ్డి కోసం పశువులు తిరుగుతూ ఉంటాయి . ఆ సమయంలో విద్యుత్ వల్ల జరగరాని ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున తక్షణమే విద్యుత్ శాఖఅధికారులు, అలాగే నగర పంచాయతీ వారు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. అధికారులు స్పందిస్తారని ఆశిస్తున్నామని బట్టు వారి గూడెం గ్రామ ప్రజలు తెలిపారు.

## ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాము:బీఎస్పీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొల్లి కుర్మయ్య



అక్షర విజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిన్నంబావి మండల అధ్యక్షులు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు గౌ.ఆర్మ్ స్ట్రాంగ్ హత్య చేయబడినారు,అనే వార్త చాలా దుఃఖకరమైనది మరియు బహుజన సమాజానికి ఒక తీరని లోటు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రత్యేకమైన సత్వర చర్యలకు ఆదేశాలు జారీ చేయాలని అంతేకాకుండా,ఒక గొప్ప నవ యువ బహుజన నాయకుడి హత్యకు పాల్పడిన హంతకులను వెంటనే పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలి అని తమిళనాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.వారి నాయకత్వంలో పనిచేస్తున్న యావత్ తమిళ రాష్ట్ర బహుజన నాయకులకు, కార్యకర్తలకు మరియు వారి కుటుంబ సభ్యులకు,బంధుమిత్రులకు వారు లేని లోటును తట్టుకునే శక్తి ఈ ప్రకృతి ప్రసాదించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.తమిళనాడు బహుజన యోధుడు ఆర్మ్ స్ట్రాంగ్ కి బీఎస్పీ పార్టీ తరపున మరియు చిన్నంబావి మండల బహుజన సమాజ్ పార్టీ తరపున మండల కార్యకర్తల తరపున మరియు నా వ్యక్తిగతంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.అంతేకాకుండా,తెలంగాణ రాష్ట్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మాత్రమే కాకుండా మానవతావాదులందరూ ఈ క్రూరమైన ఘటనను తీవ్రంగా ఖండించాల్సిందిగా మనవి చేస్తున్నాను.

## పేట డిఎస్పి లింగయ్యకు ఘన సన్మానం.




అక్షర విజేత/మరికల్/ధన్వాడ
మరికల్:
నారాయణపేట జిల్లా కేంద్రంలో డీఎస్పీ కార్యాలయంలో పేట జిల్లా డిఎస్పి లింగయ్య ను మన తెలంగాణ దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో రామాంజనేయులు, నారాయణపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బాలరాజులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శాలువాతో సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

# కారు దిగి చెయ్యికి షేక్ హ్యాండ్ ఇచ్చినా గద్వాల ఎమ్మెల్యే

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
కలం నిఘా న్యూస్ రిపోర్టర్ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికార కాంగ్రె స్ పార్టీలో చేరుతుండగా .. తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఈరోజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గద్వాల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి.గత కొద్దిరోజుల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. అయితే, ఆయన్ను కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపత య్య, వారి అనుచరులు ఆందోళనకు దిగారు. కొందరు ఏకంగా సెల్ టవర్ ఎక్కి నిరసన తెలపడంతో పాటు, పెట్రోల్ పోసుకుంటా మని హెచ్చరించారు. గతంలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ కార్యకర్తలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశా రు. అయినా కార్యకర్తలు ససేమిరా అనడంతో.. సీఎం రేవంత్ రెడ్డి రంగం



లోకిదిగి సరితా తిరుపత య్యతోపాటు స్థానిక కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడినట్లు తెలిసింది. కృష్ణ మోహన్ రెడ్డి పార్టీలోకి వచ్చినా మీకు సముచిత స్థానం ఇస్తామని సరిత తిరుపతయ్యకు రేవంత్ హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రూట్ క్లియర్ కావడంతో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, దీపాదాస్ మున్షిల ఆధ్వర్యంలో గద్వాల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు..

# సుప్రభాత్ రావుపై ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఫిర్యాదు.

## అదే పార్టీకి చెందిన టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ తీవ్ర ఆరోపణలు.

అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట్ మున్సిపాలిటీ లో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సహకారంతో కస్మాన్ కుంటను,అక్కడి స్థలాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు అమ్ముకున్నాడని,అదే స్థలంలో నిర్మించిన అపార్ట్మెంట్ కు సంబంధించి పెద్ద మొత్తంలో దేవేందర్ రెడ్డి కి డబ్బులు ముట్ట చెప్పాడని రామాయంపేట మాజీ సర్పంచ్, టీపీసీసీ రాష్ట్రఅధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ఆరోపించాడు. ఈ మేరకు తాను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి విచారణ జరిపించాలని కోరుకుంటూ తెలిపారు. అపార్ట్మెంట్ పూర్తి గా ఇల్లిగల్ కన్స్ట్రక్షన్స్ తో పాటు, 20 ఫీట్ల రోడ్డు మాత్రమే నిర్మించారని,పెంట్ హౌస్ నిర్మాణం కూడా పూర్తిగా అక్రమంగా నిర్మించారని, టిఆర్ఎస్ పార్టీతోను ,నాయకుల తో ను సుప్రభాత రామకు ఫెవికలు సంబంధం ఉందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్ రెడ్డితో చీకటిసంబంధాలు.ఒప్పందాలు ఉన్నాయని, అధికారం ఉన్న సమయంలో దేవేందర్ రెడ్డిచేసే అక్రమాలపై ఎన్నడు, ఎక్కడ కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవని తెలిపారు.ముఖ్యంగా కోనాపూర్ సొసైటీ విషయంలో దేవేందర్ రెడ్డి అక్రమాల మీద ఎన్నడూ కూడా పెదవివిప్పిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం ఎలాంటి పదవి లేకున్నా ,చెట్లు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నచందంగా అతని తీరు అద్దం పడుతోందన్నారు.గడిచిన అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ కమిటీలు వేయకుండా, కార్యకర్తల ప్రచార ఖర్చులకు చే%శీ%దాల్సిన ఫండ్ ను సరిగా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు.గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమికి కారణాల మీద విచారణ చేపట్టి వాస్తవాలు బయటపడతాయని తెలిపారు.రామయంపేట లో 14 పోలింగ్ భూత్ ల ఫండ్ ను,12 పోలింగ్ భూతులకు కూడా సరిగా ఇవ్వకపోగా మిగిలిన 2 భూతుల ఫండ్ కు లెక్కేలేదన్నారు .నిజాలు తెలియాలంటే భూతుల వారిగానాయకులు ,కార్యకర్తలను వివరాలు అడిగితే నిజాలు తెలుస్తాయన్నారు.ఎన్నికల ఫండ్ దుర్వినియోగం చేయడం కోసం సుప్రభాతరావు భూతు కమిటీలు ఏర్పాటు చేయ లేదని, ఒక్కో భూతు నుండి ఐదుగురు సభ్యులతో కమిటీ వేయాలని, సూచించిన డబ్బులు మిగిలించుకోవలనే దుర్బుద్ధితో కమిటీలు ఏర్పాటు చేయలేదనీ తెలిపారు. వీటన్నింటిమీద వెంటనేవిచారణ జరిపించాలని ఆయన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ను కోరారు. కొందరు విలేక రులు కస్మానికుంట కతం అని రాస్తే వారిపై కేసులు పెట్టించిన దాఖలాలు ఉన్నాయని రామచంద్ర గౌడ్ తెలిపారు.

# "ఇంతవరకు ఒక లెక్క ఇక ముందు ఒక లెక్క "

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ
శని వారం నర్వ మండల కేంద్రంలో జరిగే నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రాంభమైయ్యే కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి అయిన శ్రీమతి అరుణమ్మ కు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా ప్రారంబం చేయాలని నిలదీశారు. "సొమ్మొకడిది సోకొకడిది" అన్న తీరుగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడుతున్న మక్తల్ శాసన సభ్యులు మరియు అధికారులు ఎంపీ నే లెక్క చేయకుండా మా ఇష్టం వచ్చినట్లుగా చేస్తామంటే ఇకముందు కుదురదు."ఇంతవరకు ఒక లెక్క ఇక ముందు ఒక లెక్క "రాబోయే రోజులల్ల మక్తల్ నియోజకవర్గం లోని 7 మండలాలల్లో ప్రభుత్వ పరంగా జరిగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏ కార్యక్రమానికైనా, అది శిలా ఫలకం కావచ్చు, ప్రారంభోత్సవం కావచ్చు,సర్వసభ్య సమావేశం కావచ్చు తప్పని సరిగా అరుణమ్మ కు ముందస్తు సమాచారం ఇచ్చిన తరువాతనే ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే విదంగా అధికారులు చూసుకోవాలి.ఎం ఎల్ ఏ తో మాట్లాడు కొని తేదీ మరియు సమయం డిక్లెయిర్ చేసుకొని, నామ మాత్రంగా ఎంపీ కి చెప్తామంటే ఊరుకొనేది లేదు అని బిజెపి రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులూాష్ట్ర కార్యవర్గ సభ్యులుబంగ్లా కార్యవర్గ సభ్యులుబంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

# సమస్య పరిష్కారం చేసిన పంచాయతీ సెక్రెటరీ ధనలక్ష్మి.

## కాట్రియాల నాలుగో వార్డులో సమస్య పరిష్కారం.

## సర్పంచ్ లేకున్నా సమస్య పరిష్కారం.

అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో నాలుగవ వార్డులో చింత చెట్టు వద్ద ఉన్న నల్ల కలెక్షన్ నుండి ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయని దీంతో గ్రామంలోని ట్యాంకులోకి వెళ్లే నీళ్లు సరిపోవడంలేదని ఆమె తెలిపారు. ఈ సమస్య వల్ల ఇక్కడి ప్రజలకు కనీసం గంట సేపు కూడా తాగునీరు రావడంలేదని తెలిపారు. వచ్చిన నీళ్లు కనీస అవసరాలకు సరిపోవడం లేదని తెలిపారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా గ్రామ సర్పంచ్ లేకున్నా వెంటనే పైపులను బాగు చేయించిందని ప్రజలు తెలిపారు.






4%ష్ట్ర% వార్డ్ లో చింత చెట్ల కాడ ఉన్న నీళ్ళ కుండి వద్ద నీళ్ళు వృధాగా పోతున్నాయి. దీని వల్ల పైన ఉన్న నీళ్ళ టాంక్ లోకి సరిపడా నీళ్ళు వెళ్ళడం లేదు. దాని వల్ల కనీసం 1గంట సేపు కూడా నల్లనిల్లు రావడం లేదు. అవి కనీస అవసరాలకు కూడా సరిపోవడం లేదు. ఇట్టి విషయంపై గట్టగారి మహేష్ కు చెప్పడం జరిగింది కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. కావున ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా విలేజ్ సెక్రటరీ మేడంను కోరుతున్నాంచింత చెట్ల కాడ ఉన్న నీళ్ళ కుండి వద్ద నీళ్ళు వృధాగా పోతున్నాయి. దీని వల్ల పైన ఉన్న నీళ్ళ టాంక్ లోకి సరిపడా నీళ్ళు వెళ్ళడం లేదు. దాని వల్ల కనీసం 1గంట సేపు కూడా నల్లనిల్లు రావడం లేదు. అవి కనీస అవసరాలకు కూడా సరిపోవడం లేదు. ఇట్టి విషయంపై గట్టగారి మహేష్ కు చెప్పడం జరిగింది కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. కావున ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా విలేజ్ సెక్రటరీ మేడంను కోరుతున్నాంఇట్టి విషయంపై గట్టగారి మహేష్ కు చెప్పడం జరిగింది కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. కావున ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా విలేజ్ సెక్రటరీ మేడంను కోరుతున్నాం

## సమాచార శాఖ కమిషనర్ గా మంచికట్ల అనిల్ కుమార్ ని నియమించాలి : చారకొండ బాబు



అక్షర విజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ చారకొండ బాబు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నా సమాచారా శాఖ కమిషనర్ గా కౌన్సిల్ ఫర్ సిటీజెన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు మంచికట్ల అనిల్ కుమార్ ని నియమించాలని కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. చిన్నంబావి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ చారకొండ బాబు మాట్లాడుతూ ప్రజల హక్కుల కొరకు పాటు పడే అత్యంత కీలకమైన సమాచార శాఖ కమిషనర్ పోస్ట్ ఎన్నో రోజుల నుండి ఖాళీగ ఉందని దానివల్ల ఎన్నో ఫైల్లు పెండింగ్ లో ఉన్నాయని,సమస్యలు పరిష్కారం కాకా,సమాచారం హక్కు చట్టం నీరు గారే ప్రమాదం ఉందన్నారు.సామాజిక స్పృహతో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ స్థాపించి సమాచార హక్కు చట్టం ద్వారా ఎన్నో సమస్యల్ని పరిష్కారం చూపుతూ ఇప్పటి వరకు 6 వేలకు పైగా సామజిక కార్యక్రమాలు చేపడుతూ పారాదర్శక పాలనే ధ్యేయంగా ముందుకు వెళుతున్న విద్యవేత్త,సామాజిక వేత్త,ఉచిత సివిల్స్ కోచింగ్ లు నిర్వహిస్తున్న మంచికట్ల అనిల్ కుమార్ ని సమాచార కమిషనర్ గా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్ల బోయ ఆంజనేయులు,యోహాను,శాంత కుమార్,బొల్లె రాజు,పోతుగంటి విష్ణు,బీచుపల్లి ఆంజనేయులు,మహమ్మద్,శాంతి నగర్ రాజశేఖర్,ఇటిక్యాల విజయ్,నారాయణపేట శ్రీనివాసులు,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకమనే పూదోటలో విరబూసిన నిరం"జనుడు"కు జన్మదిన శుభాకాంక్షలు: చారకొండ బాబు



అక్షర విజేత చిన్నంబావి
నిబద్ధత,నిజాయితీ,విలువలకు ప్రతిరూపంగా నమ్మిన నాయకునికి నీడల హంగు ఆర్భాటాలకు తావివ్వక అనునిత్యం కార్యకర్తలకు నాయకునికి వారధిగా సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తూ,ఎవరు ఎన్ని నిందలు వేసి అవమాన.అగౌరపరచాలని కుటిల ప్రయత్నం చేసిన ఎక్కడ కూడా రాజీపడక,తలవంచకుండా శత్రువుకు సైతం తన చిరునవ్వును సమాధానమిస్తూ పదిమందికి సహాయం చేయడం తప్ప చెయ్యిచాచని నైజాన్ని ప్రదర్శిస్తూ జూపల్లి గారికి ఇసుమంత కూడా తన వల్ల చెడ్డపేరు రాకుండా నిలువెల్లా నిబద్ధతతో వ్యక్తి గత కార్యదర్శి గా 25 ఏళ్ల మైలురాయిని చేరుకొని,జూపల్లి గారి చెంతన ఎన్నో రాజకీయ సంక్షోభాలనూ అవమానాలను.మోసగాళ్లను స్వార్థపరులను దగ్గరుండి చవిచూసిన కల్మషం లేని చిరునవ్వుల కళాపోత మా అందరి ఆత్మీయ సోదరుడు మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ అన్నకు మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మీ ఆత్మీయ మిత్రుడు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ చారకొండ బాబు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం యన్మన్ గండ్లలో ఘనంగా జెండా ఆవిష్కరణ..



అక్షర విజేత జడ్చర్ల...
సహకార సంఘం ద్వారా సకాలంలో రైతులకు రుణాలు, ఎరువులు రాయితీపై అందజేస్తున్నామని సహకార సంఘం అధ్యక్షులు మాడెమో ని నర్సింలు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలోని యన్మన్ గండ్ల పీఏసీఎస్ కార్యాలయంలో జెండావిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా ఎంతో మంది రైతులు, చిరువ్యాపారులకు రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా రైతులకు కోట్లాది రూపాయల రుణాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్లు కే. ప్రతాప్,కే.శశిధర్ రెడ్డి, ఆర్. వెంకటేష్, అంకం ఆంజనేయులు, ఎం.కృష్ణయ్య, మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరిక




అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ లో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. నేడు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పు కోనున్నారు ఈ నేపథ్యంలో.. జోగులాంబ గద్వాల్ నుంచి కృష్ణమోహన్ హైద్రాబాద్ కు బయలుదేరారు. అనంతరం రేవంత్ రెడ్డితో భేటీ కానున్నారు. అనంతరం హస్తం పార్టీలో చేరనున్నారు.అయితే కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని నిన్న సీఎం రేవంత్ రెడ్డికి కలిసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, సరిత తిరుపతయ్య భేటీ జరిగినా కృష్ణమోహన్ కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారనే వార్త సంచలనంగా మారింది.అయితే అధిష్టాన పెద్దలు మాత్రం సరితను బుజ్జగించే పనిలో వున్నట్లు సమాచారం.స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల జెడ్పీ చైర్పర్సన్ సరితా తిరుపతయ్య మధ్య గత కొంతకాలంగా రాజకీయ విభేదాలు ఉన్నాయి.ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. రెండూ వేర్వేరు పార్టీలే అయినప్పటికీ గద్వాల నియోజక వర్గంపై ఇరువురి మధ్య రాజకీయ పోరు నడుస్తోంది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ సరిత మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరుకుంది.అధికారులు ఎవరికి వారుగా వ్యవహరించి ఇబ్బందులకు గురిచేస్తున్నారనే చర్చ సాగుతోంది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో ప్రొటోకాల్ వివాదాలు రాజుకుంటున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో జెడ్పీ చైర్పర్సన్ సరిత సొంత క్యాడర్ను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాకను సరితా తిరుపతయ్య తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు.

## టీపీసీసీ పదవిని డాక్టర్ ఎస్ ఏసంపత్ కుమార్ కేటాయించాలి




అక్షర విజేత ఐజ మండలం
ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటితెలంగాణ.రాష్ట్రముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి స్థానంలో పిసిసి పదవిని దళిత సామాజిక వర్గానికి చెందిన ఏఐసిసి సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే అయిన డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్. కేటాయించాలని ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పలు గ్రామాల నాయకులతో కలిసి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా మద్దిలేటిమాట్లాడుతూ....డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ . విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ సైనికులుగా పనిచేస్తూ ఏఐసిసి సెక్రెటరీగా పేరు తెచ్చుకున్న నాయకుడిగా దళిత సామాజిక వర్గంలో మచ్చలేని మనిషిగా విద్యావంతునిగా మీరుగాంచిన వ్యక్తి , ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకున్న ప్రజా నాయకుడు అన్నారు.30 సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ పార్టీని నడిపించడంలో అధిష్టానానికి జత వీడని తోడుగా నడుచుకున్నాడుదళితులు అధిక సంఖ్యలో ఉన్న ఈ రాష్ట్రంలో వెనుకబడిన కులాల అభ్యున్నతికై సరియైన నాయకత్వాన్ని పో

## పాముల నుండి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న సింగరేణి స్నేక్ సొసైటీ.



అక్షర విజేత మందమర్రి
సింగరేణి స్నేక్స్ సొసైటీ అధ్యక్షుడు అంగోత్ రవికుమార్ ఒక ప్రకటన ద్వారా తెలుపుతూ పట్టణ ప్రజలకు సింగరేణి స్నేక్ సొసైటీ ఎల్లవేళలా అండగా ఉంటుంది వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరించడం సహజం కాబట్టి పట్టణ ప్రజలు ఏదైనా పాములు కనిపించినట్లయితే తక్షణమే సింగరేణి స్నేక్ సొసైటీ హెల్ప్ లైన్ నెంబర్ 88 97017110 గల నెంబర్ కు ఫోన్ చేసిన 20 నిమిషాల లోపు అక్కడ ఉన్న పాములు సురక్షితంగా పట్టుకొని తిరిగి అడవిలో వదిలేస్తారు . అంతేకాకుండా మా సొసైటీ కి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు పాములను పడుతున్నారు ప్రజల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు అలాంటి వారికి సొసైటీకి ఎలాంటి సంబంధం లేదు వారిపై సొసైటీ తగిన చర్యలు తీసుకుంటుంది. ఈ సొసైటీలో మందమర్రి పట్టణానికి సంబంధించి శ్రీనివాస్. మహేందర్. బీ జోన్ ఏరియా కు సంబంధించి నరేష్, మంచిర్యాల్ ఏరియా కు సంబంధించి రాజు, బెల్లంపల్లి ఏరియాకు సంబంధించి దినేష్, అనేవారు సొసైటీ నుండి పనిచేస్తున్నారు ప్రజలు గమనించగలరు.

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మరియు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు , కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు...

## కుక్కలకు.రేబిస్ టీకాలు.

### రామాయంపేట మున్సిపల్ చైర్మన్ మల్లే జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహణ.



అక్షర విజేత.రామయంపేట
రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ బాదే చంద్రం, వెటర్నరీ డాక్టర్ తిరుపతి జంతువులకు రేబిస్ టీకాలు ఉదయం 10 లకు ప్రపంచ జూనోసిస్ డే సందర్భం గా రేబిస్ టీకాలు వేయడం ప్రారంభించినారు రామాయంపేట ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలోని గల ప్రాంతీయ పశు వైద్య శాల యందు పట్టణ ప్రజలకు ఏమనగా మూడు నెలల వయసు పైబడిన పెంపుడు కుక్కలకు , పిల్లులకు ఉచితంగా రాబీస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం ప్రారంభించినారు. ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని పట్టణ ప్రజలకు తెలియజేసినారు. వెటర్నరీ అసిస్టెంట్ సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కాట్రియాలలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు. హనుమాన్ దేవాలయంలో నీళ్లు పోసి అభిషేకం నిర్వహించారు.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో వర్షాల కోసం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న వర్షాలు కురవకపోవడంతో గ్రామస్తులు శివ పంచాయతన హనుమాన్ దేవాలయంలో నీరు పోసి జిల్లా అభిషేకం నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి నీటి బిందెను తీసుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం హనుమం తుడు,శివుడి పై నీరు పోసి వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వరి నాటు వేసే సమయం ఏర్పడి నప్పటికీ వర్షాలు లేక పంటలు పండే పరిస్థితి కనిపించక పోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.దేవుడి దయవల్ల ఇప్పటికైనా వర్షాలు కురుస్తాయని పాడిపంటలు బాగా పండుతాయి అని ఆశిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, గ్రామ పెద్దలు బిల్లంశ్యామ్ రెడ్డి, కొప్పుల వెంకట రాజం, కొత్త రాజేందర్ గుప్త, చాకలి శ్యాములు, గొల్ల శ్రీశైలం,బెల్లం మహేందర్ రెడ్డి, కంది మల్లారెడ్డి, శ్రీశైలం రెడ్డి, కుమార్,నాగరాజు ,గ్రామ పెద్దలు యువకులుపెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

SUBSCRIBE ENABLE NOTIFICATION

## ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం - నిర్వహణ ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్







అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం:- ఈరోజు రేపు అనగా జూలై 6 7 తేదీలలో తెలంగాణ 10వ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు సీనియర్ విభాగాలలో ప్రారంభమయ్యాయి.ఖమ్మం పట్టణంలో టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఈరోజు అటహాసంగా ప్రారంభమయ్యాయి. మహిళల మరియు పురుషుల విభాగాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మరియు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ విచ్చేస్తారని ఈ కార్యక్రమానిర్వాహకులు చెప్పారు ఈ విభాగాలలో ఫలితాలు రేపు సాయంత్రం అనగా ఏడో తారీకు సాయంత్రం వెల్లడిస్తారు ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ క్రీడాకారులకు మరియు అతిధులకు అన్ని ఏర్పాట్లు చేసినది. రాష్ట్ర నలుమూలల నుండి అన్ని విభాగాల క్రీడాకారులు పోటీలలో పాల్గొనుటకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ సిహెచ్ మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150, నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారము




అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం:- నగరంలో గట్టయ్య సెంటర్ ఎన్ఎస్పి రోడ్ రోటరీ కమ్యూనిటి సెంటర్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 , నూతన కార్యవర్గం రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 2024-2025సంవత్సరమునకు గాను నూతన అధ్యక్షులుగా ఎన్నికోబడిన శ్రీ నల్లమోతు రవీంద్రనాథ్ , కార్యదర్శిగా హరి శ్రీనివాస్ మరియు కోశాధికారిగా బొడ్డు సుధాకర్ లచే పీడీజీ మల్లాది వాసుదేవ్ ప్రమాణస్వీకారము చేయించారు .
అనంతరం పదవీ బాధ్యతలను అప్పగించారు . ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పీడీజీ వడ్లమాని రవి , పీడీజీ వడ్లమాని రాజ్యలక్ష్మి , డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు మరియు అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు లు హాజరయ్యారు . ముఖ్య అతిథి వడ్లమాని రవి మాట్లాడుతూ 3150 డిస్ట్రిక్ట్ లో ఖమ్మం రోటరీ క్లబ్ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని అన్నారు . నేటి వరకు షుమారు లింబ్ సెంటర్ ద్వారా షుమారు 12,000 కృత్రిమ కాళ్ళు ఉచితముగా పేదలకు పంపిణీ చేసినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారిని ప్రత్యేకంగా అభినందించినారు .
నూతనముగా నిర్మించిన రోటరీ ట్రస్ట్ భవనములో డైగ్నోస్టిక్ సెంటర్ , ఫిజిఒథెరపీ కేంద్రమును ప్రారంభించుటకు అవసరమైన పరికరములు కొనుగోలు చేయుటకు గాను నిధులను సీస్సార్ ఫండ్ ద్వారా సమకూర్చుటకు తమ ఆమోదమును తెలిపారు .
భారతదేశములో మరియు అంతర్జాతీయంగా రోటరీ సంస్థ చేయు విస్తృతమైన సేవలను సోదాహరణముగా వివరించారు .

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జీవన్ రామ్ కు నివాళులర్పించిన మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
బడుగు బలహీన వర్గాల కు ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్, వికారాబాద్ అసోసియేషన్ సీనియర్ నాయకులు శంకర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించిన గొప్ప మేధావులు బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ లే అని, వీరు లేకుంటే అణగారిన వర్గాల ప్రజల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 1898వ సంవత్సరం ఏప్రిల్ 5న బిహార్ రాష్ట్రం చాంద్వా గ్రామంలో శోభిరామ్ వసంత దేవి దంపతులకు జన్మించారని అన్నారు. జగ్జీవన్ రామ్ 6వ ఏటనే తండ్రి మరణించాడు అని పేర్కొన్నారు. బాల్య దశలో పాఠశాలలో కుండలో నీళ్లు తాగనీయలేరని, కుల పరీక్షను ఎదుర్కొన్నాడని పేర్కొన్నారు.1931లో కలకత్తా విశ్వవిద్యాలయంలో బి ఎస్సీ డిగ్రీ పాస్ అయ్యాడని, 1935లో డాక్టర్ బీర్బల్ కుమార్తె అయిన సౌభాగ్యవతి ఇంద్రాణి దేవితో వివాహం జరిగిందని అన్నారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని గడిపాడని అన్నారు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా, 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యుడిగా, 33 సంవత్సరాలు మంత్రిగా ఉండి అనగారిన ప్రజల ఆకలి తీర్చిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయనకు నేటి వరకు భారతరత్న ఇవ్వకపోవడం కుల వివక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు నిఖిల్, వెంకటేష్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్, సీనియర్ న్యాయవాదులు శంకరయ్య, పెండాల అనంతయ్య, సాయి కృష్ణ, నరసింహులు, రవీందర్, సాయికుమార్, అరవింద్, సంజీవ్, రాఘవన్ నాయక్, ఆనంత్ రెడ్డి, పరమేష్, మయూర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## చదువు భారం -కానీ చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు

### - 150 మంది పేద విద్యార్థులకు 2 లక్షల విలువైన బ్యాగులు, పుస్తకాలు వితరణ

### మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ-



అక్షర విజేత ఖమ్మం :-
ఖమ్మం :చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, చదువు ఆర్థిక భారమైనా విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. రఘునాథపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 150 మంది నిరుపేద విద్యార్థులకు శనివారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి బొడ్డు సత్యనారాయణ వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలు, బ్యాగులు, టైలు, బెల్టులు అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.



## సానిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్కులు, పలక బల్పం అందజేత.



అక్షర విజేత.రామాయంపేట
సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన భార్గవ్ ఆర్యన్, అభిలాష్ వారి సహకారం తో హవేలీ ఘనపూర్ మండలం కొచ్చేరువు తండా గ్రామ పంచాయితీ గాజులవాయి తండాలోని పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో బుక్స్,పలకలు, స్కేల్,పెన్సిల్,రబ్బరు లు మరియు చాక్లెట్ లు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ మా తండా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పద్ధతి చాలా అమోఘమని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఒక్క ఫోన్ కాల్ తో స్పందించిన శివనాయక్ కి తాండా వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా గతం లో కూడా తను చేసిన సేవ కార్యక్రమాలు చాలా ఉన్నాయి. అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ,యువ నాయకులు శ్రీను నాయక్,సూర్య నాయక్,నరేష్ నాయక్,రమేష్ నాయక్,శేఖర్, నరేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అశోక్ గౌడ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేను వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అశోక్ గౌడ్ ని ఆప్యాయంగా పలకరించి బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు. భవిష్యత్తులో మన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, మాజీ సీఎం కేసీఆర్ కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటాడని అన్నారు. పార్టీ ఎదుగుదల కోసం కోసం శాయ శక్తుల కృషి చేయాలని అన్నారు.

## గద్వాల బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు వాల్మీకులకేనా ?



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాలలో డీలపడ్డ బిఆర్ఎస్ పార్టీ....మళ్లీ పూర్వ వైభవం రావాలంటే బీసీలతోనే అవుతుందంటూ గుసగుసలుగద్వాల బిఆర్ఎస్ పార్టీ బాధ్యతలు వాల్మీకులకు ఇచ్చేదుకు సిద్ధమవుతున్న అధిష్టానంగట్టు మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు కి టిఆర్ఎస్ పార్టీ బాధ్యతలు ఇస్తారంటూ ప్రచారం

## భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారికి గారి వర్ధన్ సందర్భంగా నివాళు లర్పించిన యువ నాయకుడు పృథ్వీరాజ్




అక్షర విజేత పటాన్చెరు
భారత మాజీ ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రావ్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా పటాన్చెరు యువ నాయకుడు పృథ్వీరాజ్ గారు పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి అంజలి ఘటిస్తూ నివాళులు అర్పించడం జరిగింది. ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రావ్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా పటాన్చెరు యువ నాయకుడు పృథ్వీరాజ్ గారు పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి అంజలి ఘటిస్తూ నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి ఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు రుద్రారం శంకర్ గారు, బాయికాడ విజయ్, అఫ్జల్ గారు, అడ్వకేట్ శ్రీరాములు గారు, శంకరయ్యరాష్ట్ర నాయకులు రుద్రారం శంకర్ గారు, బాయికాడ విజయ్, అఫ్జల్ గారు, అడ్వకేట్ శ్రీరాములు గారు, శంకరయ్య గారు, యాదయ్య గారు, రాజు గారు, వెంకటేష్ గారు, తదితరులు పాల్గొనడం జరిగింది.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం



SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
ఆదివారం జూలై 7,2024

## మాకు న్యాయం చేయండి....

**- ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు....**





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు భాగంలో డబ్బాలు ఉన్న వారు ఆదుకోవాలని వ్యాపారస్తులు శనివారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగొంది వీరన్న లను కోరారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ డబ్బాలు తొలగిస్తారని వేసుకున్న డబ్బాల కు అద్దె చెల్లించాలని అడుగుతున్నారని వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులతో మొరపెట్టుకున్నారు. సంవత్సరాల పాటుగా తాము డబ్బాలలో వ్యాపారం చేసుకుంటూ ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. మాకు న్యాయం చేయాలంటూ వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులను కోరారు. అందుకు కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తానని వ్యాపారస్తులకు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షులు బేలగొంది వీరన్న ,హరీష్ కుమార్, జంగిడి రవి, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, తదితర నాయకులు, పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థినినీ సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ



అక్షర విజేత కొండపాక
బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థిని సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ రవీందర్లకుడారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన నాగపురి అనూష బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన సందర్భంగా శనివారం నాడు పాఠశాల ఆవరణలో మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్ మరియు టిఆర్ఎస్ నాయకులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు రాదని అనూష నిరూపించిందని వారి కుటుంబం పేద కుటుంబం అయినప్పటికీ చదువులలో అనూష ప్రతిభ కనబరిచి త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించిందని భవిష్యత్తులో ఉన్నత చదువులు కూడా అనూష మరింత మెరుగ్గా రానించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు స్వామి, కర్ణాకర్, మల్లేశం, బిక్షపతి ,సంతోష్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాజీ వైస్ ఎంపీపీ నీ సన్మానించిన గ్రామస్తులు



అక్షర విజేత కొండపాక
ఉమ్మడి కొండపాక మండల వైస్ ఎంపీపీ దేవీ రవీందర్ ను ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో ఎంపీటీసీగా పనిచేసిన అయనను గ్రామస్తులు శనివారం నాడు గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వైస్ ఎంపీపీగా పదవిలో ఉండి గ్రామానికి ఎన్నో నిధులను గ్రామానికి తీసుకువచ్చారని మరియు వ్యక్తిగతంగా ప్రజలకు అండదండగా ఆపద వేళల్లో ఆదుకునే వారని వారు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా

**- జిల్లా మంత్రుల సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా**
**- జిల్లాకు యునివర్సిటీ కోసం కృషి చేస్తా**
**- కొత్తగూడెం విమానాశ్రయం, సింగరేణి, స్పాంజ్ ఐరన్,ఇతర పరిశ్రమలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తా**
**- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**- ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి కాంగ్రెస్ కార్యాలయానికి రాగా..శ్రేణుల ఘన సత్కారం**



అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం: తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించి, తన అవకాశం మేరకు అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేశాక, తొలి సమావేశాల అనంతరం మొదటిసారి జిల్లాకు విచ్చేసిన ఆయన తొలుత నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సాదర స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టి , మంత్రులు తుమ్మల, పొంగులేటి సారథ్యంలో పనిచేస్తానని అన్నారు. భారీ మెజారిటీ అందించిన ప్రజలకు పాదాభివందనంతనకు అఖండ మెజారిటీ అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు శిరస్సు వంచి వారికి పాదాభివందనం చేస్తున్నానని చెబుతూ.. కృతజ్ఞతలు తెలిపారు. అత్యధికంగా ఖమ్మం నియోజకవర్గం లో 86వేల మెజారిటీ వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో కూడా 60 వేల మెజారిటీ అందించి ప్రజలు తనకు గురుతర బాధ్యతను అప్పగించారని ఆనందం వ్యక్తం చేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అభయమిచ్చారు. పాలేరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదాంరాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గతంలో పాలేరులో పలు అభివృద్ధి పనులు చేశారని.. ఆమె సహకారంతో పర్యాటక కేంద్రంగా మలిచేందుకు కృషి చేస్తానని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఈ విషయంపై తాజాగా చర్చించామని, ఇతర పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాకు యూనివర్సిటీ.. కొత్తగూడెంలో విమానాశ్రయంపై..ఖమ్మం జిల్లాకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ అన్నారు. అలాగే కొత్తగూడెంలో విమానాశ్రయం ప్రాజెక్టు అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉందని.. ఈ అంశంపై ఇటీవల మంత్రి పొంగులేటి కదలిక తెచ్చారని, అది పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. స్పాంజ్ ఐరన్, మిగతా మూతపడిన పరిశ్రమలు తెరిపించేందుకు చర్చిస్తానన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, కీలక అంశాలపై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని ఎంపీ అన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు..తాము కేంద్ర ప్రభుత్వానికి శత్రువులం కాదని, దేశాభివృద్ధికి కచ్చితంగా సహకరిస్తామని తమ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రకటించారని ఎంపీ రఘురాంరెడ్డి గుర్తు చేశారు. విపక్షంగా తమను దూరం పెట్టొద్దని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమాన అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజల పక్షాన ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐ ఎన్ టి యు సి నేత కొత్తా సీతారాములు, నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, బాలగంగాధర్ తిలక్, వడ్డెబోయిన నరసింహారావు, హుస్సేన్, మలీదు వెంకటేశ్వర్లు, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవో 10ని వెంటనే రద్దు చేయాలి

**అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు జీవో 10తో నష్టం**
**సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్**




అక్షరవిజేత,దుబ్బాక :
సిద్ధిపేట జిల్లా దుబ్బాక లొ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి,జూలై 1 నుండి ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి.సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్సు రూ.2 లక్షలు,హెల్పర్స్ కు రూ.1 లక్ష చెల్లించాలి.వి అర్ ఎస్ సౌకర్యం కల్పించాలని. కోరుతూ దుబ్బాక ఐసీడీస్ ఆఫీస్ సీడీపీఓ కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు .అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది వనిచేస్తున్నారని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని అన్నారు.ఈ సమ్మె సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్కు రూ.2 లక్షలు, హెల్పర్స్ రూ. 1 లక్ష పెంచుతామని, పెన్షన్ మరియు విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది.అనంతరం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ ఉద్యోగుల స్థితిగతులు,గత 24 రోజులు సమ్మె జరిగిన వరిస్థితి, ఆ సమ్మె నందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, హామీల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ గురించి కూడా వివరంగా ప్రభుత్వం ఐసీడీఎన్ మంత్రి మరియు ఐసీడీఎస్ రాష్ట్ర అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చామని తెలిపారు.అయినా పై అంశాలను పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయం.పైగా రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలకు వ్యతిరేకంగా, ఏకపక్షంగా అతి తక్కువ డబ్బులు చెల్లించి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ను జూలై 1 నుండి ఇంటికి పంపించాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు.అంగన్వాడీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని జీవో 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో అంగన్ వాడి హెల్పర్స్ లక్ష్మినర్సవ్వ, భూదవ్వ, నర్సవ్వ, మల్లవ్వ, పాపవ్వ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





అక్షరవిజేత,ఖానాపురం :
ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలోని టి టి డబ్ల్యూ ఆర్ సైనిక్ స్కూల్ నందు ఏకకాలంలో 1500 మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20 కోట్ల మొక్కలను నాటాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం మే కాదు వాటిని పెద్దగా అయ్యే వరకు పెంచాలని అన్నారు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా అందరు పని చేయాలని అన్నారు.అంతే కాకుండా ఆక్సిజన్ కొనుకున్నె పరిస్థితి రాకుండా ఉండాలంటే రాబోయే తరాలకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవాలంటే అందరం విధిగా చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాలి అని ఆన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ కళాశాలలో నెలకొన్నటువంటి పలు సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు చెప్పి తక్షణమే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# గద్వాల బీఆర్ఎస్ పార్టీకి పెద్దదిక్కు నాగర్ దొడ్డి వెంకట్రాముడేనా

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
బీఆర్ఎస్ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గద్వాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ క్యాడర్ కాంగ్రెస్ క్యాడర్ లో విలీనం అయింది.అయితే కాంగ్రెస్ లో విలీనం అయింది కేవలం బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అనుచర వర్గమే.దీంతో జిల్లాలో మిగిలిన బీఆర్ఎస్ పార్టీ నాయకులలో బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎవరివనే చర్చ జిల్లాలో జోరుగా ప్రచారం సాగుతోంది.మిగిలిన బీఆర్ఎస్ నాయకులలో అత్యంత సినియర్ నాయకుడు,ఉద్యమ సమయం నుండి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కు జిల్లాలో అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన నాగర్ దొడ్డి వెంకట్రాముడుకి పార్టీ పగ్గాలను అందించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు చర్చ జరుగుతుంది.వామపక్ష భావజాలం కలిగిన నాయకుడిగా,బీఆర్ఎస్ పొలిటిబ్యూరో సభ్యుడిగా, కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు కేసీఆర్ కు అండదండగా,వెంకట్రాములు అని పేరు పెట్టి పిలిచే సఖ్యత ఉండడం,మరి ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎలాంటి నామినేటెడ్ పదవులు పొందకపోవడంతో ఇప్పుడు నాగర్ దొడ్డి వెంకట్రాముకు కలిసిరావచ్చు.ప్రస్తుత ఎమ్మెల్యే బండ్ల కంటే ఎక్కువ ప్రజాదరణ కలిగి,బీసీ సామాజికవర్గానికి చెంది,గద్వాల నియోజకవర్గంలో పరిచయం అక్కరలేని వ్యక్తిగా ఉండడం,గతంలో పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి కావడంతో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీగా నాగర్ దొడ్డి వెంకట్రాముడును ప్రకటించవచ్చని తెలుస్తుంది.వారం రోజుల్లో పార్టీ అధిష్ఠానం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రకటనపై సంప్రదింపులు జరిపి ఫైనల్ చేయనున్నారు

# పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి జన్మదిన సందర్భంగా



అక్షర విజేత పెబ్బేరు
ప్రభుత్వ హాస్పటల్ లో మరియు బస్టాండ్ వద్ద ఉన్న యాచకులకు బ్రెడ్ పండ్లను పంపిణీ చేసినకాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెబ్బేరుపట్టణ కేంద్రానికి చెందిన పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని కోదండరాం రెడ్డి జన్మదిన వేడుక ను పురస్కరించుకొని ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్న బాధితులకు గర్భిణీలకు పెబ్బేరు బస్టాండ్ వద్ద ఉన్న యాచకులకు బ్రెడ్ ఫండ్లను పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎం.డి ఆరిఫ్ ఎం.డి మజీద్,ఎం.డి మన్సుర్,పాతపల్లి చంద్రశేఖర్ మిద్దె శ్రీకాంత్ ఎం.డి మాసామ్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నాణ్యత కూడిన గృహ నిర్మాణాలు చేపట్టాలి...



అక్షరవిజేత,భీమవరం:
ప్రభుత్వం నిర్మించే గృహాలు నాణ్యతతో ఉండేలా గృహ నిర్మాణ శాఖా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు సి. నాగరాణి అన్నారు. శు క్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 46వ హౌసింగ్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కేకును కట్ చేసి గృహ నిర్మాణ శాఖ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ అధికారులు సిబ్బంది ప్రభుత్వం పేదల కొరకు నిర్మించే గృహములు నాణ్యతతో ఉండేలా నిర్మించి, సమిష్టిగా పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టరుకు జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారులు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.పేదల కొరకు నిర్మించే గృహములు నాణ్యతతో ఉండేలా నిర్మించి, సమిష్టిగా పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టరుకు జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారులు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గృహానిర్మాణ శాఖ ఇన్చార్జి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ. ఈ బి.వెంకట రమణ, వి.ఎన్. వేణుగోపాల్, డి. ఈలు ఎన్ వి ఎస్ గోపాల్ రాజు, ఆర్.త్రిమూర్తులు, పి. వెంకటేశ్వరరావు, పి.శివరామరాజు, కెకెడిటి వరప్రసాదు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డి.రామకృష్ణ, ఏ ఈ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రాం జీవితం స్ఫూర్తిదాయకం: ప్రభుత్వ విప్- ఆది శ్రీనివాస్

### వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వర్ధంతి వేడుకలు



అక్షర విజేత వేములవాడ
దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ వారు చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేల కృషి చేయాలన్నారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు.జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి కూడా వారి అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి సేవలు అందించారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో వారు స్పీకర్ గా ఉండి తెలంగాణ బిల్లు పాసయ్య సమయంలో వారు ఉన్నారని గుర్తు చేశారు.. ప్రజలను చైతన్యవంతం చేయడంలో వారు ఎప్పుడు ముందు ఉండేవారన్నారు..రాష్ట్ర ప్రభుత్వం నిస్సహాయకులకు సహాయం చేయడానికి అరుగ్యారెంటీలని అమలు చేస్తోందన్నారు... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతు రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని. అది కూడా ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.. 2008 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు ఉమ్మడి రాష్ట్రంలో ఏకకాలంలో రైతులకు 68 వేల కోట్లు రుణమాఫీ చేశామని మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీతో రాష్ట్రంలో 31 వేల కోట్లు చేయడం జరుగుతుందని అన్నారు..రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దానికోసం రాష్ట్రప్రభుత్వం కమిటీ వేసిందన్నారు...రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు..

# తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

### చొప్పదండి బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పిట్ట మనోహర్



అక్షర విజేత,చొప్పదండి:
దేశం లో బీజేపీ అధికారం లోకి వచ్చాక మత పరమైన కుల వివక్ష తోకూడిన హత్యలు ఎక్కువయ్యాయి ప్రశ్నించే. గొంతులపై, ప్రజా స్వామ్య వాదుల పైహత్యలు దాడులు పెరిగి పోయాయి. ఎస్సీ, ఎస్టి,బీసీ, మైనారిటీ లపై, మహిళలపై దాడులు పెరిగిపోయాయి ఇలాంటి దుర్ఘటనలను పోలీస్ వ్యవస్థ నిస్పాక్షపాతంగా అణిచి వేయాలి. నేరస్తులు ఎంతటి వారైనా దుండగులు ఎవరైనా సరే చట్ట ప్రకారం అరెస్ట్ చేసి శిక్షించాలి. న్యాయ స్థానాలు ఇలాంటి దురఘటన ల కేసు లను వేగంగా విచారించి కఠిన శిక్షలు విధించాలి. ఇలాంటి దుర్ఘటనలలో రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తల ప్రమేయం ఉంటే వారిని జీవిత కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలి. ఆయా పార్టీల గుర్తింపును రద్దుచేయాలి. అత్యున్నత స్థాయి జ్యుడిసియరి అధికారి చే విచారణ చేపట్టి నేరస్తులకు జీవిత కాల శిక్ష వేయాలి.

# గ్యాస్ లీక్ అవ్వడంతో తృటిలో తప్పిన పెను ప్రమాదం స్థానికుల సమాచారం స్పందించిన ఫైర్ సిబ్బంది



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం జూపల్లి గ్రామంలో శనివారం వృద్ధురాలు కిష్టమ్మ ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో పంటలు వ్యాపించాయి.గమనించిన కిష్టమ్మ బయటికి రావడంతో స్థానికులకు సమాచారం తెలపడంతో కర్ర సహాయంతో సిలిండర్ బయటకు తీసుకువచ్చి సిలిడర్ మంటలు అధికం కావడంతో స్థానికులు కల్వకుర్తి అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయడంతో ఫైర్ ఇంచార్జ్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని సిలిండర్ మంటలు ఆర్పడంతో మృదురాలు క్షేమం,ఎలాంటి ప్రమాదం జరగలేదని అగ్నిమాపక ఇన్చార్జి తెలిపారు.చుట్టుపక్కల ఉన్నవారు గ్రామస్తులు పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

## ఉపాధ్యాయ సంక్షేమమే యస్.టి.యు ధ్యేయం



అక్షర విజేత,ప్యాపిలి:
సమస్యల పరిష్కారం కోసం సంఘం యొక్క అవసరం చాలా ఉంటుందనీ.. సంఘం లేకపోతే చాలా సమస్యలకు పరిష్కారం ఆలస్యం అవుతుందనీ, సమస్య సత్వర పరిష్కారం కోసం మనకు సంఘాలు చాలా ఆవశ్యకం అనీ యస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక్ తెలిపారు. 77 సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ సంక్షేమం కోసం మరియు విద్యారంగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఉపాధ్యాయులకు ఎన్నో సౌకర్యాలు, ప్రయోజనాలను సాధించి పెట్టిన, పెడుతున్న గొప్ప సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అనీ అటువంటి గొప్ప సంఘంలో సభ్యులుగా ఉండడం చాలా గొప్ప విషయం అని కావున ఉపాధ్యాయులు యస్.టి.యు సంఘములో సభ్యులుగా చేరి సంఘం యొక్క నిర్మాణానికి, యస్.టి. యు సంఘం పటిష్టతకు తోడ్పాటు అందించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (యస్.టి.యు) ప్యాపిలి మండల నాయకులు వెంకట్ నాయక్,చిన్నపరెడ్డి, చంద్రమౌళి,ఈశ్వర్ యాదవ్,వెంకటేశ్వర్లు,మద్దిలేటి పిలుపు ఇచ్చారు. ప్యాపిలి మండలంలో 2024-2025 సంవత్సరానికి గాను ఎస్.టి. యు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. యస్.టి.యు ప్యాపిలి మండల ముఖ్య నాయకులు అందరూ తమ యొక్క యస్.టి.యు సంఘ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడం జరిగింది.అదేవిధంగా మండలంలో జలదుర్గం ఉన్నత పాఠశాల,రాచర్ల ఉన్నత పాఠశాల, బూరుగల ఉన్నత పాఠశాల,రామకృష్ణాపురం, నేరేడుచర్ల, బోయిన్ చెరువు రుపల్లె,సీతమ్మ తండా, లక్ష్మి తండా తదితర గ్రామాల్లో ఉపాధ్యాయుల తో ఎస్టియు సంఘం యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాథమిక ఉన్నత పాఠశాలలను యస్. టి.యు నాయకులు సందర్శించి అక్కడి ఉపాధ్యాయులను కలిసి వారి యొక్క సమస్యలు మరియు పాఠశాలల సమస్యలు తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇస్తూ..యస్.టి.యు సంఘము యొక్క సభ్యత్వం కోరుతూ ఉపాధ్యాయుల చేత సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక్, యస్.టి.యు నంద్యాల జిల్లా ఉపాధ్యాయవాణి కన్వీనర్ చిన్నపరెడ్డి, యస్.టి.యు ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మండల సహధ్యక్షులు ఈశ్వర్ యాదవ్, వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ చలో ఈదుముడి కరపత్రాలు ఆవిష్కరణ

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల రాము



అక్షర విజేత,ప్యాపిలి:
స్థానిక మండలంలోని అంబేద్కర్ విగ్రహం నందు ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బి.ఎన్. రమేష్ కుమార్ మాదిగ,ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నంజిని మాదిగ పిలుపునిచ్చారు. మాదిగ రాజకీయ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రమోహన్ మాదిగ, ఆవుల రాము ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువసేన విభాగం రాష్ట్ర అధ్యక్షులు హాజరై అంబేద్కర్ విగ్రహం నందు మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై నేడు మాదిగల పుణ్యక్షేత్రం ప్రకాశం జిల్లా, నాగులుప్పులపాడు, ఈదుమూడి గ్రామంలో జరగబోయే మాదిగల మహా జాతరను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా హలో మాదిగ చలో ఈదుముడి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చక్ర పకీరప్ప,ఆవుల కంబగిరి, రాజశేఖర్, జే రాజశేఖర్, యు సుధాకర్, దేవేంద్ర,కే హరి, పి సతీష్,ఏ అనిల్, ఏ జాను, ఏ మిల్టన్, వెంకటేష్, బోస్,ఓబుళపతి, రామంజి, రంగా, నాగరాజు . తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
విజేత
ఆదివారం జులై 7,2024

## టిడ్కో ఇళ్ల నిర్మాణం వేగవంతం చెయ్యాలి....

**కలెక్టర్ సి.నాగరాణి అధికారు లకు ఆదేశాలు జారీ....**

**టిడ్కో గృహ నిర్మాణాలపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష...**



అక్షరవిజేత,భీమవరం: పీ.ఎం.ఏ.వై, టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సి. నాగరాణి అధికారులకు సూచించారు. కలెక్టరేట్ ఛాంబర్ నందు ఆమె గృహ నిర్మాణం, టిడ్కో ఇంజనీరింగ్ అధికారులతో జిల్లాలోని గృహ నిర్మాణాలపై సమీక్షించారు. జిల్లాలో పీ.ఎం.ఏ.వై అర్బన్ కింద 70,119 గృహాలు మంజూరు కాగా, 45,843 గృహ నిర్మాణాలు కొనసాగు తున్నాయని, ఇప్పటివరకు 29,256 గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. అలాగే పీఎంఏవై గ్రామీణ్ కింద 3,673 ఇళ్లు మంజూరు కాగా 3,290 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని, ఇప్పటివరకు 1,803 ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.

## చొప్పదండి మండల విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీ నియామకం



అక్షర విజేత,చొప్పదండి: కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ బ్రహ్మశ్రీ శ్రీరామోజు రవీంద్ర చారి అధ్యక్షతన ,మండల ఇన్చార్జి జిల్లా కో కన్వినర్ ప్రభాకర్ పర్యవేక్షణలోచొప్పదండి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ గొల్లపల్లి శ్రవణ్ కుమారని ప్రధాన కార్యదర్శి గా బ్రహ్మశ్రీ రామానుజాచారి ను ఉపాధ్యక్షులుగా చిలుకనూరు మహేష్ ని హాజరైన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులందరి ఆమోదముతో నియమించారు , నియామక పత్రాలు అందిస్తూ కమిటీలు ఏర్పాటు చేయుటకు విశ్వబ్రాహ్మణ సమగ్ర జన గణన చేపట్టుటకు బాధ్యతలను అప్పగించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓప మండల అధ్యక్షులు బ్రహ్మశ్రీ పెద్దపల్లి శంకరాచా మండల అధ్యక్షులు బ్రహ్మశ్రీ చామనపల్లి శంకరాచార్య రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ తోవిటి సదానందం మండల స్వర్ణకార సంఘం మరియు మనవయ్య సంఘం నాయకులు, జిల్లా కో-కన్వీనర్లు బ్రహ్మశ్రీ ఉప్పుల సురేష్ పాల్గొన్నారు ఇట్టి సమావేశంలో జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంచే తక్షణమే “విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్” సాధించుకోవాలని అన్నారు.. ఇట్టి జనగణన కార్యక్రమం వలన ప్రభుత్వమ నుండి పొందే ఫలాలను,, హక్కులను సాధించుట కొరకు రాజకీయంగా ఎదుగుట కొరకు మన ఓటు బ్యాంకు ను చూపించుటకు గాను దోహద పడుతుందని అని తెలిపినారు

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన నేత బాబు జగ్జీవన్ రామ్



అక్షర విజేత, మోర్తాడ్ : దళిత రత్న భారత దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశవ్యాప్తంగా దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధికి కృషిచేసిన ఏకైక నేతాబాబు జగ్జీవన్ రామ్ అని మోర్తాడ్ మండల దళిత సంఘం పెద్ద మనుషులు తోట గంగారం, దండుచిన్న గంగారం, తేడ్డు అరుణ్, సంఘ సభ్యులు కే.గంగాధర్, తెడ్డు గురువయ్య, కిషన్, సంజీవ్, మహిపాల్, రాజేశ్వర్ లు కొనియాడారు. ముందుగా మండల కేంద్రమైన మోర్తాడ్ లోని దళితరత్న, దేశ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పాలభిషేకంతో, జలాభిషేకం చేసారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు ఆయన చేసిన సేవలను మరవలేనివని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందు సాగాలని పిలుపునిచ్చారు.

## నూతన చట్టాలపై పోలీసు అధికారులకు అవగాహన కార్యక్రమం..!





అక్షర విజేత గద్వాల్ బ్యూరో భారత ప్రభుత్వ%శీ% తీసుక వచ్చిన నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయడం తో పాటు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది కావున నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. కొత్త చట్టాల పై పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్ ల రైటర్లకు, కోర్టు డ్యూటీ అధికారులకు న్యాయ నిపుణులు పోలీస్ లీగల్ అడ్వైసర్ రిటైర్డ్ పీపీ ఈ రాములుతో జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు నూతన చట్టాల మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వచ్చాయని, ప్రజలకి మరింత సమర్ధవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం నూతన చట్టాలలో కల్పించబడిందని అన్నారు.జిల్లా లోని అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండేందుకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని,అయినప్పటికీ న్యాయ నిపుణుల చేత అవసరమైనప్పుడు ఒరియెంటేషన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు.నూతన సెక్షన్లను ప్రతి ఒక్కరూ కూలంకషంగా నేర్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలుగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షల విధింపు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు పలు అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, రైటర్స్ నూతన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమం లో జాగ్రత్తగా ఉంటూ ఒకటికి రెండు సార్లు విశ్లేశించుకుంటూ ముందుకు వెళ్లాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం లీగల్ అడ్వైసర్ కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు,సిబ్బందికి వివరించడం తో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె.గుణ శేఖర్,డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల్,ఆలంపూర్, శాంతి నగర్ సిఐ లు భీమ్ కుమార్, రవిబాబు, సైబరు క్రైం సిఐ రాజు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, స్టేషన్ రైటర్ లు , %జజుచీూ% రైటర్స్ లు, కోర్టు డ్యూటీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశంలో కులం నిర్మూలన జరగాలి

## కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ




అక్షర విజేత:అచ్చంపేట సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ నిమ్న జాతులను అణిచివేయుటకు ఆయుధంగా ఉన్న మనుధర్మ శాస్త్రం కుల సమస్య దేశంలో నిర్మూలన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు.కెవిపిఎస్ నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతుల 6,7, జగజీవన్ రావు భవనం అచ్చంపేట్ లో జరుగుతున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 6486 కులాలు 28 వేల ఉపకులాలు ఉన్నాయని అన్నారు.తరతరాలుగా మనస్మృతి మనుధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కులం పేరా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మన ధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని చెబుతూనే దళిత గిరిజన ప్రజల పైన దాడులు చేసి హత్యలు,అత్యాచారాలు చేసిన వాళ్లను దండలేసి ఊరేగింపులు చేయడం అంటే ఎంత కులోన్మాద భావజాలం గల ఆర్ఎస్ఎస్ మూలాలేనని అన్నారు.నేడు విద్య వైద్యం పేదలకు అందడం లేదని సంక్షేమ రంగాలపైన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని విమర్శించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పలాలను ప్రతి పౌరుడు అందుకునే నిజమైన రోజు రావాలంటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలించబడాలని అన్నారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.దళిత బంధు ఇండ్లు ఇండ్ల స్థలాలు విదేశీ విద్యా నిధి పథకం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల దళిత గిరిజనుల పైన దాడులు పెరిగాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అన్నారు.హాస్టల్ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు,కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ మల్లేష్.రైతు సంఘం జిల్లా నాయకులు దేశనాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న,కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు, బంతిని,రాజు,బంగారయ్య, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి హత్యను ఖండించిన బీఎస్పీ నాయకులు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో సిట్టింగ్ జడ్జితో విచారించి దుండగులకు కఠిన శిక్ష వేయాలిబీఎస్పీతోనే బహుజనులకు న్యాయంప్లాకార్డ్ లతో నిరసన వ్యక్తం చేసిన నేతలుబీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబుతమిళనాడు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ ను దుండగులు హత్య చేయడం హేయమైన చర్య అని బీఎస్పీ గద్వాల జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులను పట్టుకుని విచారించి కఠిన శిక్షణ విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆర్మ్ స్ట్రాంగ్ చిత్రపటాలతో కూడిన ప్లాకార్డ్ లతో నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ...దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మత పరమైన కుల వివక్షతో కూడిన హత్యలు ఎక్కువయ్యాయని అన్నారు.ప్రశ్నించే గొంతులపై, ప్రజాస్వామ్య వాదుల పై హత్యలు దాడులు పెరిగి పోయాయయి పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టి,బీసీ, మైనారిటీ లపై, మహిళలపై దాడులు పెరిగిపోయాయని విమర్శించారు.ఇలాంటి దుర్ఘటనలను పోలీస్ వ్యవస్థ నిస్పాక్షపాతంగా అణిచి వేయాలని.. నేరస్తులు ఎంతటి వారైనా దుండగులు ఎవరైనా సరే చట్ట ప్రకారం అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు.న్యాయ స్థానాలు ఇలాంటి దుర్గటన కేసులను వేగంగా విచారించి కఠిన శిక్షలు విధించాలన్నారు.ఇలాంటి దుర్ఘటనలలో రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తల ప్రమేయం ఉంటే వారిని జీవిత కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించి. ఆయా పార్టీల గుర్తింపును రద్దుచేయాలని డిమాండు చేశారు.అత్యున్నత స్థాయి జ్యుడిసియరి అధికారిచే విచారణ చేపట్టి నేరస్తులకు జీవిత కాల శిక్ష వేయాలన్నారు.క్రూరమైన నేరల్లో ఉన్న ఖైదిలకు ఎట్టి పరిస్థితుల్లో క్షమా భిక్ష పెట్టరాదు(గుజరాత్ ఘటన లో బిల్కాస్ బానో కేసు లో నేరస్తులకు క్షమా భిక్ష ) అని అన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూలై 7,2024

## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

### -రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖతో పాటు పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి వైద్యారోగ్య శాఖ కమిషనర్ కర్ణన్ సమీక్ష జరిపారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. గడిచిన మూడేళ్ళుగా జిల్లాలో ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదని, అయితే పట్టణ ప్రాంతాలలో ఒకింత వేగంగా విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నివాస ప్రాంతాన్ని ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ సీజనల్ వ్యాధులను నివారించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో జింక్ మాత్రలు, ఓ.ఆర్.ఎస్. అందుబాటులో ఉంచాలని అన్నారు. డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన వివరాలను ప్రైవేట్ ఆసుపత్రులు సైతం అందించేలా చూడాలన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలు వైద్యారోగ్య శాఖతో సమన్వయము ఏర్పర్చుకుని, డెంగ్యూ, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. వ్యాధులు ప్రబలకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే, చాలా వరకు సీజనల్ వ్యాధులను నిరోధించవచ్చని సూచించారు. పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు, గ్రామాలలో ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు వైద్యారోగ్య శాఖ అధికారులతో కలిసి సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు అమర్ సింగ్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ కుమార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని జాలిగామ గ్రామంలో శనివారం మంగలి యాదగిరి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటుకు శిరీష.రాజు, నేతని అశోక్ రావు, గంగల మల్లేశం,చిట్యాల ఎల్లం, శ్రీనివాస్,దయానంద్, మాజీ సర్పంచ్ శివయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్ హితవు

### -న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా, తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జి శ్రీసుధ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూ, తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. కానీ నేడు అనేకమంది విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగించే అంశంగా మారిందన్నారు. అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికత, సమాచార విప్లవంతో విజ్ఞాన పరమైన అనేక అంశాలను తెలుసుకునే వెసులుబాటు ఏర్పడిందని, అదే సమయంలో యువత, విద్యార్థులు పెడద్రోవ పట్టేందుకు కూడా ఇవి కారణభూతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గమ్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లక్ష్యం వైపు పయనించే క్రమంలో ఎదురయ్యే అపజయాలు, ప్రతీకూల పరిస్థితులను చూసి ఎంతమాత్రం వెనుకంజ వేయకూడదని, జీవితంలో గెలుపోటములు ఒకే నాణానికి రెండు పార్శ్వాలు వంటివని ఉద్బోధించారు. విద్యార్థి దశ నుండే క్రీడలు, వ్యాయామాలు వంటివి ఆచరిస్తే, గెలుపోటములను సమానంగా స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని అన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ, మన లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్తే తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని హితబోధ చేశారు. హైకోర్టు జడ్జి పి.శ్రీసుధ మాట్లాడుతూ, బాధ్యతల భారం తెలియని నేటి తరం పిల్లలు, చిన్నచిన్న కారణాలకే మానసిక సమతుల్యాన్ని కోల్పోతున్నారని, అలాంటి వారు ఎంతో సులభంగా డ్రగ్స్ వైపు మొగ్గుచూపుతూ వాటికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమను తాము పరిరక్షించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటుపడినట్లు గమనిస్తే, వెంటనే వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని, దీనిని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండడం వల్ల ఎదుర్కోవాల్సి వచ్చే శిక్షలు తదితర అంశాల గురించి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్బల్యతను కలిగించడమే కాకుండా, సమాజానికి కూడా ఎంతో హానికారకంగా మారాయని అన్నారు. కాగా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాల గురించి జిల్లా జడ్జి సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ డిక్లరేషన్లు అని ఉత్తమాటలేనా

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ డిక్లరేషన్లు అని ఉత్తమాటలేనా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బిజేపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎన్నికల ముందు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, తల్లి, తండ్రి, భార్యకు 25000 గౌరవ పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు దాని ఊసే లేదని, ప్రతి ఏడాది జూన్ 2 నాటికీ అన్ని శాఖల్లో జాబ్ క్యాలండర్ ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు చేపడతమని హామీ ఇచ్చి ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ విడుదల చేయలేదని సెప్టెంబర్ లోపు నియామకాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి మేఘ డిఎస్సీ అని చెప్పి 7 నెలలు గడుస్తున్న నియామకాలు పూర్తి స్థాయిలో జరగడగం లేదని, మేఘ డిఎస్సీ విడుదల చేయాలని బిజేవైఎం కార్యకర్తలు నిరసనలు చేస్తే పోలీసులతో నిర్భందించి, ముందస్తు అరెస్టులు చేసి, పలు చోట్ల లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే మేఘ డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. పోలీసులు తమ వైఖరి మార్చుకోకపోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని జిల్లా పోలీస్ కమీషనర్ ను హెచ్చరించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కుల గణన, బిసి కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలో వచ్చిన 6 నెలలోపే బీసీ రిజర్వేషన్లు పెంపోందిస్తామని అలాగే కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బిసి రిజర్వేషన్ 23 శాతం నుండి 42 శాతనికి పెంచుతామన్న హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 2వ దశ గొర్రెల పంపిణీ ఏమైందని ప్రశ్నించారు. జరిగిన మొదటి విడత కుంభకోణంలో గత ప్రభుత్వాన్ని కేసీఆర్ ని కాపాడే కుట్ర చేస్తుంది. కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు అని రైతు సంక్షేమం కొరకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అని చెప్పి రైతులను మోసం చేసిందని రైతన్నల సాగుకు ఇస్తానన్న 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్హులైన మీడియా మిత్రులకు ఇళ్ళ కేటాయింపు హామీ హామీగానే ఉందని గత ప్రభుత్వం బీఆర్ఎస్ ఇల్లు నిర్మించి ఇస్తానని 10 ఏళ్ళు మోసం చేసి, కాంగ్రెస్ రేవంత్ సర్కార్ కూడా అదే తోవలో పోతుందని అన్నారు. ఉచిత బస్సు అని అమ్మాలక్కలకు కొట్లాట పెట్టిందని ఆటో డ్రైవర్ అన్నలకు భరోసాగా ఏడాదికి 12000 ఆర్థిక సాయం ఏమైందని రేవంత్ ని ప్రశ్నించారు. మేనిఫెస్టో లో పెట్టిన డిక్లరేషన్లు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. నిన్న జరిగిన జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం జరిగిందని అర్బన్ నియోజకవర్గంలో అమ్మ వెంచర్, సోనీ ఫంక్షన్ హాల్ బ్రిడ్జి పనులు మద్యాంతరంగా నిలిచిపోయిన వాటిని పూర్తి చేయాలనీ, కంఠేశ్వర్, గాజుల్ పేట్, దేవి టాకీస్ స్మశాన వాటికల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అలాగే నగరంలో బొందెం చెరువు, రామర్తి చెరువు కబ్జా దారుల పైన చర్యలు తీసుకోవలని, శంబుని గుడి చుట్టూ ఉన్న అక్రమ షాపులను తొలగించాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో 12 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని జిల్లాలో జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని వారికీ ఉపయోగకరంగా ఉంటుందని భోధన్ బస్టాండ్ కాంప్లెక్స్ వంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్స్ ఎరం సుధీర్, మాస్టర్ శంకర్, అసంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, బీజేపీ కార్యాలయ సెక్రటరీ బద్దం కిషన్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, పుట్ట వీరేందర్, బీజేపీ నాయకులు, ప్రభాకర్, ఆనంద్, పవన్, కార్తీక్, ఖైజార్, అంబదాస్, హరీష్, భూమేష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని ముచ్కూర్, మెండోరా గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను శనివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన ఈర్లపెల్లి సాగర్ గౌడ్ కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వైద్య ఖర్చుల కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భూమేష్ కు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరగడంతో ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెండోరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలకృష్ణ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సంతాపాన్ని తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరె స్వామి, కుంట రమేష్, జేజే నర్సయ్య, అనంత రావ్, వాక మహేశ్, రాజు, పల్లే శేఖర్, మల్లెల లక్ష్మణ్, లింబాద్రి, అవినాష్, సేవాలల్, నాయకులు, కార్యకర్తలు, పల్లే శేఖర్, మల్లెల లక్ష్మణ్, లింబాద్రి, అవినాష్, సేవాలల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్ బదిలీపై వెళ్లడం బాధాకరం -వీడ్కోలు సమావేశంలో 108 ఉద్యోగులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కోఆర్డినేటర్ గా సేవలు అందించిన విజయేందర్ బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉందని 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంకరి విజయ్ కుమార్ అన్నారు. బదిలీపై వెళ్తున్న, ఇక్కడికి వస్తున్న అధికారులను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ పాల్గొన్న కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న విజయేందర్ రెండేళ్లుగా ప్రజలకు అత్యవసర సమయంలో 108 వాహనాలను అందుబాటులో ఉంచి సేవలందించారని గుర్తు చేశారు. ఉద్యోగులకు, ప్రభుత్వ యంత్రంగానికి, సంస్థను సమన్వయ పరుస్తూ విధులు నిర్వహించేలా చేశారని చెప్పారు. ఈయన స్థానంలో కొత్తగా కోఆర్డినేటర్ గా చేరిన శ్రీకాంత్ సైతం 108 పరంగా ప్రజలకు సేవలందిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ లింగచారి, ఉద్యోగులు రమేష్, గణేష్, నరేందర్ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీల ముందు జెండా ఆవిష్కరణ




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్ పల్లి, మెండోరా, బాల్కొండ, షెట్ పల్లి, ముప్కాల్, బాల్కొండ, భీంగల్, రామన్నపేట్ సొసైటీ, వివిధ మండలాల్లోని ఆయా గ్రామాలలో సహకార సంఘాల భవనాల ముందు మోర్తాడ్ సొసైటీ చైర్మన్లు బద్దం అశోక్ రెడ్డి, తాళ్ల రాంపూర్ సొసైటీ చైర్మన్ పెద్ద కాపు శ్రీనివాస్, ఏర్గట్ల సొసైటీ చైర్మన్ బర్మా నరసయ్య, రామన్న పెట్ సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, శెట్పల్లి సొసైటీ చైర్మన్ సింగిడి రెడ్డి రాజేశ్వర్, సొసైటీల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్లు మోర్తాడ్ మాజీ సర్పంచ్, మోర్తాడ్ సొసైటీ వైస్ చైర్మన్ గడివే నవీన్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, సహకార సంఘ సభ్యులు, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు భూత్పురం మహిపాల్, ముత్యాల లక్ష్మణ్, న్యాయకపు సాయన్న, మోర్తాడ్ మాజీ ఉపసర్పంచ్ ఎలాల భూమన్న, సహకార సంఘ సభ్యులు, షెట్ పల్లి సొసైటీ వైస్ చైర్మన్ పత్రి సుదర్శన్, వివిధ సొసైటీల వైస్ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, మోర్తాడ్ సొసైటీ కార్యదర్శి కాశిరాం, శెట్పల్లి కార్యదర్శి నారాయణ, వివిధ సొసైటీల డైరెక్టర్లు, కార్యదర్శిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని ముచ్కూర్, మెండోరా గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను శనివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన ఈర్లపెల్లి సాగర్ గౌడ్ కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వైద్య ఖర్చుల కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భూమేష్ కు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరగడంతో ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెండోరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలకృష్ణ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సంతాపాన్ని తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరె స్వామి, కుంట రమేష్, జేజే నర్సయ్య, అనంత రావ్, వాక మహేశ్, రాజు, పల్లే శేఖర్, మల్లెల లక్ష్మణ్, లింబాద్రి, అవినాష్, సేవాలల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు అర్పించిన ఏకైక నేత డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆదర్శం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల కేంద్రంతోపాటు, బట్టాపూర్, దోమ్చందా, గుమిర్యాల్ గ్రామాలలో మండల బిజెపి అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, ఆయా గ్రామాల బిజెపి నాయకులు, బుత్ సాయి బిజెపి నాయకులు, కార్యకర్తలు శనివారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, పలువురు బిజెపి నాయకులు, బూత్ సాయి నాయకులు మాట్లాడారు. కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ మంత్రి పదవిగా విధులు నిర్వహిస్తూనే, కాంగ్రెస్ అమలు చేసిన 370, ఆర్టికల్ వంటి చట్టాలను అమలు చేయడం వల్ల, దేశానికి భంగం కలిగిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించినప్పటికీ, వారు పట్టించుకోవడంతో మంత్రి పదవికి రాజీనామా చేశారని వారు అన్నారు. 370,ఆర్టికల్ రద్దుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూనే, ఒకే దేశంలో రెండు జెండాలు ఏర్పాటు చేయడమేమిటని, రెండు ప్రధాని పదవులు ఏర్పాటు చేయడం ఎందుకని, భారతదేశ ఐక్యతకు వ్యతిరేకించి, పోరాటం చేసిన ఏకైక మహానుభావుడని వారు కొనియాడారు. భారతదేశంలో ఒకే విధానం, ఒకే ప్రధాని, ఒకే చట్టం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం చేసిన నేత అని వారు పేర్కొన్నారు. ముందు దేశం ముఖ్యం, పార్టీ తర్వాత అని, దేశ పాలనకు సెల్ఫీస్టుపనికిరాదని, ఒకే దేశం ఒకే ప్రజానీకం ఉండాలంటూ జేసేవ వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసిన ఏకైక వ్యక్తి అని వారన్నారు. దీంతో ఆయన వ్యతిరేకిస్తున్న విధానాలను నచ్చక ఎవరో కావాలని హత్య చేశారని అన్నారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ విధానాల మేరకు, ఆయన సూత్రాల మేరకు భారతీయ జనతా పార్టీ తో పాటు,ఎన్డీఏ ప్రభుత్వం ఆయన విధానాలను, సూత్రాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు కొండ ఘన శ్యామ్, బిజెవైఎం మండల అధ్యక్షులు ప్రశాంత్, సీనియర్ బిజెపి నాయకులు అయోధ్య నరసయ్య, గణేష్, వంశీ, విట్టల్, శేఖర్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి ... అదనపు కలెక్టర్ కు రఘువీర్ వినతి...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ :ప్రమాదాలకు నెలవుగా మారిన సుభాష్ రోడ్డు నుండి సత్యనారాయణ చౌరస్తా రోడ్డు,సింగారం నుంచి అయ్యప్ప స్వామీ గుడి వరకు తరచూ జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అనపు కలెక్టర్ కు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.అధికారుల తీరు తలుపులు వేశారు గొల్లెము మరిచారు అన్న చందంగ ఉందన్నారు. అధికారులు సుభాష్ రోడ్డు నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు జరిపిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో డివైడర్లు బటర్ఫ్లై లైట్లు ఎంతో ఆర్భాటంగా వేసినప్పటికీ పై రోడ్డులో అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల మరియు పై నుండి కింది వరకు డివైడీలకు రెండు వైపులా పాదాచారుల కొరకు దారులు ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి విషయంలో సంబంధిత అధికారులకు ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ నిర్లక్ష్యం వహించడం వల్ల నిన్నటి యువకుడి దుర్మరణం. అంతేకాకుండా సుభాష్ రోడ్డు నుండి సరా బజార్ నుండి గాంధీ నగర్ నుండి సివిల్ లైన్ నుండి ఏరియా హాస్పిటల్ నుండి ద్విచక్రదారులు ద్విచక్ర వాహనదారులు అతివేగంగా ప్రయాణాలు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయి మరెన్నో ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయి. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే , కొత్త జిల్లా కలెక్టర్ సంబంధిత రోడ్డు రవాణా అధికారులు సత్వర చర్యలు తీసుకొని పై రోడ్లలో అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు వేయించి డివైడర్లకు రెండు వైపులా పాధాచారుల కొరకు ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయించి ప్రమాదాలు అరికట్టాలి

## తూప్రాన్ సిఐ రంగాకృష్ణను కలిసిన పి ఎం జియువసేన సభ్యులు!!



అక్షర విజేత ,శివంపేట. ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తూప్రాన్ సిఐ రంగకృష్ణను పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు షేక్ అలీ, రాజిపేట శేఖర్, తూప్రాన్ సిఐ రంగ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులుషేక్ అలీమాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్కరం సహకారం అందిస్తామని అన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో, మోర్తాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పుప్పల ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు, వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను నిరంతరం గుర్తింపు ఉండేలా ప్రతి బిజెపి నాయకులు, బూతుల వారిగా బూత్ కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో మొక్కలు నాటి సంరక్షించాలని ప్రధాని మోడీ ఆదేశాల మేరకు మోర్తాడ్, గ్రామాలలో మొక్కలు నాటారు. మండలంలోని మిగతా గ్రామాలలో రోజువారిగా జయంతి వేడుకలతో పాటు మొక్కలు నాటి సంరక్షిస్తామని మండల బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మోర్తాడ్ మండల అధ్యక్షులు పుప్పల నరేష్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఏక్ దేశ్ మే దో ప్రధాని, నైహీ చలేగా నహీ చలేగ అని నినాదించడమే కాకుండా, ఒకే దేశం, ఒకే చట్టం, ఒకటే న్యాయం జరగాలని ఉద్యమించిన ఏకైక ఉద్యమ కారుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎమ్మాజి మురళి గౌడ్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు భోగ దేవేందర్, సంగం అనిల్, కర్నే లక్ష్మి నర్సయ్య, లింగాల రముగౌడ్, మోహన్, దినేష్, అకిరానందన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుంటశ్రీనివాస్, పాలెం ఖయ్యూం, ఆధ్వర్యంలో సుంకెట్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఒడ్డ%శీ% ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు డాక్టర్, శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ధర్మన్న కుంట చెరువుల్లో మట్టిని మొరంను తొలగించండి.... సిపిఐ కార్యవర్గ సభ్యులు టి. వెంకటేష్ ...





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ధర్మన్న కుంట చెరువులో కొందరు మట్టి మొరం వేశారని అట్టి మట్టి మొరంను తొలగించే చర్యలు చేపట్టాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు టి. వెంకటేష్ జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాల నుండి వచ్చే నీళ్లు ధర్మన్న కుంటలో నిలవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో మరికెల్లో మంచినీటి బోర్లలో సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా పశువులకు తాగడానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.వెంటనే జిల్లా ఇరిగేషన్ అధికారులు స్పందించి మరికల్ ధర్మన్నకుంట చెరువులో మొరమట్టిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో మరికల్ ధర్మన్న కుంట చెరువు కింద ఉన్న రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. -జిల్లా ఇరిగేషన్ శాఖ డీఈ , కిరణ్ కుమార్ వివరణ....

పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఉన్న ధర్మన్న కుంట చెరువులో వేసిన మట్టిమొరంను త్వరలోనే తీసివేసేందుకు చర్యలు తీసుకుంటామని పేట జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. మరికల్ ధర్మన్న కుంట చెరువులో వేసిన వారికి త్వరలోనే నోటీసులను అందజేస్తామన్నారు. ధర్మన్న కుంట చెరువులో మట్టిమొరం తొలగించే ఏర్పాట్లు తీసుకుంటామన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం...

### 2 కోట్ల 50 లక్షలతో వ్యయంతో 23, 25 ,29వార్డుల్లో సిసి, బిటి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం ....

### ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)...



అక్షరవిజేత,భీమవరం:
భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 23, 25, 29 వార్డుల్లో సుమారు రూ. 2 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న సిసి, బిటి రోడ్లు, డ్రైన్లను ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు మున్సిపల్ కమిషనర్ తో కలిసి శు క్రవారం స్వయంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్య ఈ రోడ్ల సమస్య మరియు డ్రైనేజీ నిర్మాణం సుమారు రూ. 2 కోట్ల 50 లక్షలతో వ్యయంతో ఈ డ్రైనేజీ మరియు సీసీ మరియు బి టి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది రానున్న రోజుల్లో భీమవరాన్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడంలో ఈ ప్రభుత్వం ముందుంటుంది చెప్పడంలో అతిశయోక్తి లేదు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## బాబు జగ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయం



అక్షర విజేత మందమర్రి
సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా,దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆది జాంబవ సంఘం పట్టణ అధ్యక్షుడు వాసాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్ లు తెలిపారు. పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో శనివారం బాబు జగ్జీవన్ రాం 38వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ప్రజలు, వెనుకబడి వర్గాల ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగక కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఆవునూరి పోశం, గౌరవ అధ్యక్షులు కంబాల రాజనర్సు, ప్రచార కార్యదర్శి దాసరి రాజనర్సు, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, రేగుంట రాజయ్య, ఉపాధ్యక్షుడు కలువల శ్రీనివాస్, నాయకులు ఆసం కొమురయ్య, వేల్పుల రవి, గసిగంటి శంకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు సైనిక్ విద్యార్థుల ఎంపిక



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు ఈ మేరకు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న అండర్ 12 అండర్ 10కేటగిరీలలో ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు సైనిక్ పాఠశాల డైరెక్టర్ కెసి రావు ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య తెలిపారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో సైనిక్ స్కూల్ పిడి ఇనాక్ పి ఈ టి విక్రములను వీరు ప్రత్యేకంగా అభినందించారు ఎంపికైన విద్యార్థులను సైనిక్ స్కూల్ పాఠశాల సిబ్బంది అభినందించారు

# భారీ వాహనాల ప్రవేశంపై ఆంక్షలు విధించాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ఖిలారోడ్డు, బోధన్ రోడ్డులో భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సుల రాకపోకలను నిలుపుదల చేయాలంటూ ఆర్టీసీ శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ మైనారిటీ నాయకులు సయ్యద్ నజీబ్ అలీ అడ్వకేట్, ఎంఏ ఫహీం మాజీ డిప్యూటీ మేయర్, అష్ఫాక్ అహ్మద్ ఖాన్, డాక్టర్ ముహమ్మద్ అక్తర్ మాజీ డైరెక్టర్ నూడ సమావేశానికి హాజరయ్యారు. పలు విద్యాసంస్థలు ఉన్న ఖిల్లా రోడ్డులో అత్యంత రద్దీగా ఉండే హైవేపై భారీ వాహనాలు, బస్సులు నిరంతరం రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాల భయం నెలకొంది. ఈ ప్రాంతం నుంచి భారీ వాహనాలు, బస్సులు రాకపోకలు సాగిస్తుండటంతో జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతం గుండా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు సంబంధించి ఈరోజు జరిగిన సమావేశంలో పలు ప్రతిపాదనలను పరిశీలించారు. చౌరస్తా కోట నుంచి గోశాల రోడ్డు, బోధన్ రోడ్డు మీదుగా వచ్చే వాహనాలను అర్సపల్లి నుంచి బైపాస్ వైపు మళ్లించాలని ప్రతినిధి బృందం తెలిపింది. బోధన్ రోడ్డు మీదుగా రోజూ 70కి పైగా బస్సులు వెళు తున్నాయని, గోశాల రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఆర్టీసీ బస్సులు ఈ ప్రాంతం గుండా వెళ్లడం కష్టమని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. గోశాల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, గోశాల కమిటీతో చర్చించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతో, పోలీసు కమిషనర్ కల్మేశ్వర్, పోలీసు అధికారులకు ప్రతినిధి బృందం సూచించారు. భారీ వాహనాలను బైపాస్ నుంచి నేరుగా ఖానాపూర్, బోధన్ వైపు మళ్లించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. దీంతో పాటు అర్సపల్లి సమీపంలోని రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కూడా అదుపులో ఉంటాయి. అర్సపల్లి రైల్వేగేట్ ట్రాఫిక్ కారణంగా చాలాసార్లు మూసివేయబడింది. ఇక్కడ నుండి బస్సులు నడపడం కష్టం, ప్రత్యామ్నాయ రహదారిగా గతంలో ఉన్న ప్రభుత్వ ఫార్మాసిటీ బ్రాహ్ దేవి రోడ్డు, నెహ్రూ పార్క్, బోధన్ బస్టాండ్‌ను పునరుద్ధరించే ఆలోచనలో ఉన్నట్లు ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలిపారు. దీంతో నగరంలో రోడ్లు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని కాంగ్రెస్ ప్రతినిధి బృందం అభిప్రాయపడింది. ఈ సమస్యను త్వరితగతిన అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయడంతో పాటు ప్రత్యామ్నాయ సూచనలు చేశారు. తరువాత, షెడ్యూల్డ్ నేషన్స్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు సమావేశం యొక్క పరిణామాల గురించి తెలియజేశారు. ఈ విషయమై



సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఈ విషయమై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి త్వరితగతిన అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## నర్సాపూర్లో పర్యటించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వం నుండి రావలసిన మున్సిపల్ నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ






అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ పట్టణంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. ముందుగా పశువుల ఆస్పత్రి వద్దకు వెళ్లి పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్ డి ఓ ఆఫీస్ లోధరణి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధరణిలోని 5, 000 వేల వరకు సమస్యలను పరిష్కారం చేశారని, ఇంకా సమస్యలు పెండింగ్లో ఉన్నాయి అవి కూడా చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం నర్సాపూర్ లోని బస్టాండ్ ను కలియతిరిగి బాత్రూంలు, బస్టాండ్ ఆవరణ, అక్కడున్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి బస్టాండ్ పరిశుభ్రత కోసం మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు విడుదల చేస్తామని, నర్సాపూర్ డెవలపింగ్ కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ పట్టణంలో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ నిర్మించిన వారికి నోటీసులు ఇచ్చే విధంగా మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. ఒకవేళ భూ యజమానులు అనుమతులు తీసుకోకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం నర్సాపూర్ బస్టాండ్ లో బస్సు ఎక్కి కొద్దిసేపు మహిళలతో మాట్లాడారు బస్సులో సౌకర్యాలు ఎలా ఉన్నాయో మహిళలతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, పశు ఆసుపత్రి డాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జ్ జయంతి

అక్షర విజేత పరిగి
భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జయంతిని పురస్కరించుకొని పరిగి పట్టణ కేంద్రంలోని మూడవ వార్డు రెండువందల ఎనిమిది బూత్ అధ్యక్షురాలు సౌందర్య ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి నిర్వహించి మొక్కలు నాటిన బిజెపి నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా బీజేపీ పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలి అని.. ఒకే దేశంలో రెండు జెండాలు రెండు చట్టాలు ఉండకూడదని మొట్టమొదటిగా అక్రోషించిన వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు. డెబ్బై సంవత్సరాల భారత దేశ ప్రజల ఆవేదనను ఎవరూ పట్టించుకోలేదు. జమ్ము కాశ్మీర్ లో ముడు వందల డెబ్బై ఆర్టికల్ ను రద్దు చేయాలని మొదటగా పోరాడిన వ్యక్తి శామ ప్రసాద్ ముఖర్జీ. ఆయన ఆశలను నెరవేర్చిన వారు దానిని నెరవేర్చి జమ్మూ అండ్ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమే అని చెప్పడమే కాదు చేసి చూపించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కింది.భారత విభజన సమయంలో జరిగిన రక్తపాతం ఒక విషాద ఘట్టం శ్యామ ప్రసాద ముఖర్జీ గారు గొప్ప తత్వవేత్త, సామాజిక విద్యా వేత్త వారు కాంగ్రెస్ లో జరుగుతున్న దేశ వ్యతిరేక చర్యలను పసిగట్టి ముందుచూపు కలిగిన వారు జనసంఘ్ ఏర్పాటు చేసి భారతీయులందరినీ ఏకీకరణ చేయడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి. నాడు భారతీయ జనసంగ్



స్థాపించి నేడు ఇంటింతై వటుడింతై అన్నట్లుగా భారతీయ జనతా పార్టీ ఏర్పడి ఎమర్జెన్సీ కాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు వారు కార్యకర్తలు అని వారు తెలిపారులిఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరసింహులు, శ్రీనివాస్,మల్లేష్, బీజేవైఎం యువ నాయకులు సాయికిరణ్, సుదర్శన్, శివకుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## దేవరకొండలోమొక్కలు నాటడం మనందరి బాధ్యత ప్రిన్సిపల్ డాక్టర్ రవి

అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ఆదేశానుసారం కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను బాగా పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. మొక్కలు నాటడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు.ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను బాగా పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. మొక్కలు నాటడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు.






## బాబు జగ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయం



అక్షర విజేత మందమర్రి

సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా,దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆది జాంబవ సంఘం పట్టణ అధ్యక్షుడు వాసాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్ లు తెలిపారు. పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో శనివారం బాబు జగ్జీవన్ రాం 38వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ప్రజలు, వెనుకబడి వర్గాల ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగక కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఆవునూరి పోశం, గౌరవ అధ్యక్షులు కంబాల రాజనర్సు, ప్రచార కార్యదర్శి దాసరి రాజనర్సు, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, రేగుంట రాజయ్య, ఉపాధ్యక్షుడు కలువల శ్రీనివాస్, నాయకులు ఆసం కొమురయ్య, వేల్పుల రవి, గసిగంటి శంకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ: ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ




ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. దేవరకొండ ఎస్ఎఫ్ఐ ఆఫీసులో శనివారం జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. బుడిగ వెంకటేష్, తదితరులున్నారు.

## ఘనంగా నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




అక్షర విజేత పిట్లం.

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జన్మదిన సందర్భంగా చిల్లర్గి సాయి నిఖిల్ గౌడ్ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో కేక్ కట్ చేసి ప్రారంభించారు. జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా చిల్లర్గి గ్రామంలోని సాయి నిఖిల్ గౌడ్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 100 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కౌన్సిలర్ సంజీవరెడ్డి పిట్లం మాజీ జెడ్పిటిసి మురళీధర్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు గైని సాయికుమార్ సురేష్ మహేష్ గుప్తా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ ప్రింట్ మీడియా నూతన కమిటీ కార్యవర్గానికి ఘనంగా సన్మానం





అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పట్టణం స్థానిక ఐబి కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ నూతనంగా ఏర్పడిన అధ్యక్ష,కార్యవర్గ సభ్యులందరికీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... జర్నలిజం అనేది ప్రజలకు సమస్యలను దృష్టిలో ఉంచుకొని మంచి చెడును ఆలోచించి ప్రజల్లో ఉన్నటువంటి వ్యత్యాసాలను ఆలోచనలను సమీకరించి ఉండే వ్యవస్థ. నూతనంగా ఎన్నిక కాబడ్డ కార్యవర్గానికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని మా సహాయ సహకారాలు మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నూతన ఎన్నిక కాబడిన పట్టణ జర్నలిస్ట్ సంఘం గౌరవ అధ్యక్షులుగా గాదె గిరిధర్ రావు, అధ్యక్షులుగా వైఎస్ కరుణాకర్ ,ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి శివప్రసాద్,కోశాధికారిగా అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులుగా జూలూరు వెంకటయ్య గౌడ్,ముదిగొండ రామదాస్,సింగం నారాయణ,సహాయ కార్యదర్శిగా దర్శనం విష్ణు,ప్రచార కార్యదర్శిగా ముసిని అంజన్ కుమార్,కార్య వర్గ సభ్యులకు ,కమిటీ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి, వనం శ్రీనివాసులు,గౌరోజు బ్రహ్మచారి,కూరెళ్ళ రామకృష్ణ, పగిడిమర్రి శ్రీనివాసులు, తిరందాసు జగదీశ్వర్,వెంకట్ నారాయణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి. అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు




అక్షరవిజేత, మధిర

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలని పోలీస్టేషన్ కు వచ్చిన బాధితులకు న్యాయం చేయాలని అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు సిబ్బందికి సూచించారు.శనివారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ను అయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి కేసుల పురోగతిని ఎస్ఐ లక్ష్మీ భార్గవిని అడిగి తెలుసుకున్నారు.స్టేషన్లోని సిబ్బందికి వర్టికల్స్ వారీగా విధులు కేటాయించాలని సూచించారు.దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని కోరారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.అలాగే జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు.ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత చట్టాలు ఐపిసి,సిఆర్ పిసి చట్టాలు రద్దయ్యాయని చెప్పారు. వీటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా చట్టాలు అమలు లోకి వచ్చాయని,కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం పొందే వీలుఉంటుందని తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ ప్రింట్ మీడియా నూతన కమిటీ కార్యవర్గానికి ఘనంగా సన్మానం



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పట్టణం స్థానిక ఐబి కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ నూతనంగా ఏర్పడిన అధ్యక్ష,కార్యవర్గ సభ్యులందరికీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... జర్నలిజం అనేది ప్రజలకు సమస్యలను దృష్టిలో ఉంచుకొని మంచి చెడును ఆలోచించి ప్రజల్లో ఉన్నటువంటి వ్యత్యాసాలను ఆలోచనలను సమీకరించి ఉండే వ్యవస్థ. నూతనంగా ఎన్నిక కాబడ్డ కార్యవర్గానికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని మా సహాయ సహకారాలు మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నూతన ఎన్నిక కాబడిన పట్టణ జర్నలిస్ట్ సంఘం గౌరవ అధ్యక్షులుగా గాదె గిరిధర్ రావు, అధ్యక్షులుగా వైఎస్ కరుణాకర్,ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి శివప్రసాద్,కోశాధికారిగా అవిరినేని శ్రీపతిరావు,ఉపాధ్యక్షులుగా జూలూరు వెంకటయ్య గౌడ్,ముదిగొండ రామదాస్,సింగం నారాయణ,సహాయ కార్యదర్శిగా దర్శనం విష్ణు,ప్రచార కార్యదర్శిగా ముసిని అంజన్ కుమార్,కార్య వర్గ సభ్యులకు ,కమిటీ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి, వనం శ్రీనివాసులు,గౌరోజు బ్రహ్మచారి,కూరెళ్ళ రామకృష్ణ, పగిడిమర్రి శ్రీనివాసులు, తిరందాసు జగదీశ్వర్,వెంకట్ నారాయణ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఐఐటి సీటు సాధించిన విద్యార్థినీకి అభినందన



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పట్టణానికి చెందిన గంజి హర్షిణి బాసర ఐఐటీలో సీటు సాధించింది. దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం హర్షిణిని అభినందించి ఆర్థిక సహాయం అందించారు. హర్షిని భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని సత్యనారాయణ ఆకాంక్షించారు. హర్షిణి ఇద్దరు అక్కలు సైతం బాసరకు ఎంపిక కావడం విశేషం. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ట్రెజరర్, సభ్యులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహేష్ గుప్తా

అక్షర విజేత పిట్లం.

జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వివరాలు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం లోని చిల్లర్గి గ్రామంలో సాయి నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో మరియు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో గౌరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.






ఉచిత రక్తదానం చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ తోట లక్ష్మి కాంతారావు ఇలాంటి జన్మదిన వేడుకలు 100 జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కౌన్సిలర్ సంజీవరెడ్డి పిట్లం మాజీ జెడ్పిటిసి మురళీధర్ గౌడ్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుత మహేష్ గుప్తా, కుమ్మరి శంకర్, బైరి కాషా గౌడ్, కుమ్మరి హనుమాన్లు, గొల్ల రాజు ,వీర గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు .

## జిజిహెచ్ ను సందర్శించిన కమిషనర్ ఆర్.వి కర్ణన్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆర్.వి కర్ణన్ కమిషనర్ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ తెలంగాణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని పలు వార్డులను సందర్శించి తగిన సూచనలను అందజేశారు. ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ఆర్.వీ కర్ణన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్, మరియు డిపార్ట్ మెంట్ ఆఫ్ బోటనీ అధ్వర్యంలో "ఎక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా కాలేజి క్యాంపస్ లో వివిధ రకాలైన మొక్కలను నాటడం జరిగింది. కళశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మి నరసింహం మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు.
లెక్చరర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రెండు కంప్యూటర్ లను బహుకరించిన పూర్వ విద్యార్థులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణం ద్వారాకా నగర్ లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో పదో తరగతి 2003 – 2004 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం రెండు కంప్యూటర్లను పాఠశాల ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పార్వతి రాజశేఖర్, ప్రశాంత్, సందీప్, సతీష్, శ్రీనాథ్, లక్ష్మీ ప్రసన్న, స్వాతి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తా.



అక్షర విజేత మందమర్రి
రోడ్లు డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు శనివారం మున్సిపల్ కార్యాలయం జరిగిన సమీక్ష అనంతరం స్థానిక పాత సినిమా హాల్ నుండి స్టేషన్ రోడ్ లోని 15 16 వ వార్డు శ్రీ పద్నాలుగు వరకు వివేక్ పాదయాత్ర చేపట్టారు ఈ సందర్భంగా రోడ్లను పరిశీలించారు ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యే వివరించారు అనంతరమైన మాట్లాడుతూ గత ప్రభుత్వం సమస్యలను నిర్లక్ష్యం చేసిందని సమస్యలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు శ్రీపతి నగర్ లోని రోడ్లు డ్రైనేజీ నాళాల సమస్యలను పరిష్కరిస్తానని స్థానికులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అనంతరం మున్సిపల్ పరిధిలోని వైకుంఠ ధామ నీ పరిశీలించారు అధికారులకు సూచించారు శ్రీపతి నగర్ లోని రోడ్లు డ్రైనేజీ నాళాల సమస్యలను పరిష్కరిస్తానని స్థానికులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అనంతరం మున్సిపల్ పరిధిలోని వైకుంఠ ధామ నీ పరిశీలించారు అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డి సుమతి ఏఈ అచ్యుత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వతుకో సుదర్శన్ ఉపేందర్ గౌడ్, కడారి జీవన్ కుమార్,గుడ్ల రమేష్, దుర్గం నరేష్ , మంకు రమేష్ ,మంద తిరుమలరెడ్డి రమేష్ ఎండి జిమెయిల్ ,సుకూర్ ,రాయబారపు కిరణ్, బుర్ర రాజు,ఆకుదారి శ్రీనివాస్, పష ,రంజిత్ ,సంతోష్ గౌడ్ ,ఆకారం రమేష్, విజయ్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన డి. హర్ష రఘురామ్
## మహిళా సంఘాలకు 20 రోజుల ఉచిత శిక్షణ కల్పించిన నాబార్డ్ సంస్థ





అక్షర విజేత మహేశ్వరం
కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ నాబార్డ్ సంస్థ (డ్వాక్రా గ్రూప్స్) మహిళా సంఘాలకు ఉచిత శిక్షణరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ సర్టిఫికెట్లు పెద్దపులినాగారం గ్రామంలో నాబార్డ్ సంస్థ రంగారెడ్డి జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ డి హర్ష రఘురాం పంపిణీ చేశారు,06 జూలై 2024 శనివారం రోజున మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయం రెండవ అంతస్తులు(డ్వాక్రా గ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం మాట్లాడుతు ఈ ఉచిత శిక్షణ శిబిరాలను(డోక్రాగ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలు 20 రోజులపాటు జరిగిన ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకున్నారని మహిళలను మెచ్చుకున్నారు 30 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో...సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా. కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ 30 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో...సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా. కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సబిత పెద్దపులినాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్. గ్రామాస్వయం సహాక సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతంగా జరుపుకున్నారు.

## భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా వేడుకలు

అక్షరవిజేత, దేవరకొండ
ప్రజా సంఘాలు దళిత సంఘాలు ఆధ్వర్యంలోభారత వారి 38వ వర్ధంతి వేడుకలను దేవరకొండ స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలోకి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నివాళులర్పించిన ప్రజాసంఘాలు దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీ జాతీయాధికార ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ 50 సంవత్సరాలు పార్లమెంట్ ఎంపీగా 30 సంవత్సరాలు కేంద్రమంత్రి కార్మిక శాఖ మంత్రి వ్యవసాయ శాఖ రైల్వే శాఖ మంత్రిగా దేశానికి అనేక సేవలు చేశారు హరిత విప్లవాన్ని సృష్టించిన మొదటి తరం నాయకుడు స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు బడుగు బలహీన వర్గాల దళిత గిరిజనుల కోసం అనేక సంస్కరణలు చేపట్టి భారతదేశం ఔన్నత్యాన్ని కాపాడిన గొప్ప నాయకుడు అని కొనియాడారుఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి మాజీ కౌన్సిలర్ పొట్ట సుగుణయ్య టీఎంహెచ్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు అరేకంటి యేసయ్య పొట్ట ఇదయ్య పండ్ల రఘురాములు నల్ల మహేష్, గార



నరసింహా, అటికేశ్వరం శంకర్ నాగరాజు సుమన్ సంజీవ కొత్తపల్లి రాములు దున్న ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలపై జరుగుతున్న అరాచకాలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం
## అపరాజిత సేవా సమితి సభ్యులు గోవర్ధన్ ప్రసన్న లక్ష్మి

అక్షర విజేత మహేశ్వరం
రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం, అపరాజిత సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో బెంగాల్ లో మహిళ లా పై జరుగుతున్న అరాచకాల పై హెూం మంత్రికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రం ఈవడం జరిగింది,బెంగాల్ లో మహిళలపై విచక్షణారహితంగా జరుగుతున్న అరాచకాలను నిరసిస్తూ వివిధ ఎన్జీవో లకు చెందిన మహిళలు నేడు పెద్ద ఎత్తున ఉద్యమించారు. రాణి రుద్రమ్మ దేవి సమితి, భగిని నివేదిత సేవా సమితి, అపరాజిత సేవా సమితి, శివశక్తి ట్రస్ట్, సరస్వతీ సేవాసమితి, ఆంజనీమాత సేవా ట్రస్ట్ ల ఆధ్వర్యంలో అధికసంఖ్యలో మహిళలు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి బెంగాల్ లో మహిళలపై పాశవికంగా జరుగుతున్న దాడులను ఖండిస్తూ నివేదికలను సమర్పించారు.అధికార టీఎంసీ పార్టీ మ్మెల్యే ల అండ చూసుకుని మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను వారు ఏకరువు పెట్టారు. స్త్రీని పూజించే భారతదేశంలో, మహిళలను కిడ్నాప్ చేయటం, లైంగిక వేధింపులకు గురిచేయటం, హలాల్ పేరిట సెక్స్ బానిసలుగా వాడుకోవటం, వివస్త్రలను చేసి ఊరేగించటం వంటి సభ్యసమాజం తలదించుకునే ఘటనలను వారు ఉటంకిస్తూ, వారిలో ఎస్సీ, ఎస్టీ, మరియు మత్స్యకారీ మహిళలు సైతం వున్నారని చెప్పుకొచ్చారు.
పోలీసులను ఆశ్రయిస్తే ఫైర్ లే తప్ప కేసులు తదుపరి దర్యాప్తుకు నోచుకోవటంలేదనీ, ముఖ్యమంత్రి ఒక మహిళ అయివుండికూడా ఇటువంటి సంఘటనలను అరికట్టకపోగా



ప్రోత్సహించేలా ప్రవర్తించటం శోచనీయమన్నారు. ఇటువంటి సంఘటనలకు స్పందించిన గవర్నర్ కు సైతం బెదిరింపులు ఎదురయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా మహిళలపై అత్యాచారాలు చేసేవాళ్ళని కఠినంగా శిక్షించాలనీ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలనీ కేంద్ర హెూం శాఖామంత్రికి జిల్లా యంత్రాంగం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.అపారాజిత సేవా సమితి సభ్యులు గోవర్ధన్ ప్రసన్న లక్ష్మీ,సుభా లక్ష్మి,శ్రీదేవి,సునీత,స్వర్ణలత గీత

## ఏపీ బహుజన జేఏసీ ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జూనియర్ లాయర్స్ కు శిక్షణ తరగతులు...

అక్షర విజేత ,భీమవరం:
ఏపీ బహుజన జెఏసి మరియు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసి యేషన్ భీమవరం శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జూనియర్స్ మరియు సీనియర్ న్యాయ వాదులకు కౌంట్ ప్రొసిడింగ్స్ పై శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ప్రముఖ మాజీ జడ్జి సల్లబత్తులు నెల్సన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మరియు ప్రముఖ న్యాయవాది ప్రొఫెసర్ పిల్లి అమూల్యరావు అధ్యక్షులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమానికి జిల్లా చుట్టుపక్కల నుంచి ప్రముఖ లాయర్లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కాటం స్టాన్లీ రాజు ఫౌండర్ అండ్ కన్వీనర్ తాళ్లూరి మధు స్టేట్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ బిరుదు గడ్డ రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు ఈది.రవి కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరి సంపత్, ఇంజేటి.వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ బేతాళ కమలాకర్, లీగల్ అడ్వైజర్ ఒడుగు అశోక్ , బోదిగడ్డ సునీల్ కుమార్ ,అంకం. లోకేష్ భీమవరం టౌన్ లీగల్ అడ్వైజర్ కందికట్ల నాగరాజు, గాతల .సందీప్, రత్నరాజు, యూత్ వింగ్ కోన రవితేజ కిరణ్ కుమార్ విప్పర్తి. సత్యవేణి, తాడేపల్లి సుబ్బారావు,



వీరయ్య పొడపాటి. రాజబాబు, వీఆర్వో యాకోబు, సి.కే చంద్రకళ పి.నీ.కే శ్రీనివాసరావు,ఏలూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి.

# తహసిల్దార్ రజని కుమారి.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలంలో ఇకనుండి ప్రజావాణి కార్యక్రమాన్ని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని రామాయంపేట తహసిల్దార్ రజిని కుమారి శనివారం విలేకరులతో తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:00 నుండి 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రామాయంపేట మండల ప్రజలు వచ్చే సోమవారం నుండి రామాయంపేట తహసిల్దార్ కార్యాలయానికి సమస్యలు ఉంటే రావాలని అనుకోరారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని మండల తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి ఉంటుందని ఆమె చెప్పారు.

# నిఖిల్ సాయి హెూటల్లో ఒక్కరోజు ముందు మాంసం వడ్డింపు

**-మున్సిపల్ అధికారుల తనిఖీల్లో బట్టబయలు**

**-15వేల రూపాయల జరిమానా విధించిన అధికారులు**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగంలోని నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హెూటల్ లో ఒకరోజు ముందు సంబంధించిన మాంసంతో కష్టమర్లకు వండి వార్చుతున్నారని, ఈ విషయం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తనిఖీల్లో బట్టబయలైంది. శనివారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, రెవిన్యూ ఆఫీసర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ నరేంద్ర ఆధ్వర్యంలో నగరంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్సులు, పరిసరాల పరిశు భ్రతపై తనిఖీలు నిర్వహించారు. నగరంలోని నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హెూటల్ లో తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం పశువధశాలకు సెలవు, కానీ త్రీ స్టార్ హెూటల్ లో శుక్రవారం స్లాటర్ హౌస్ లో వధించిన మేకల మాంసాన్ని ఫ్రిడ్జ్‌లో నిలువ ఉంచి శనివారం వాటితో మాంసం పదార్థాలను వండి హెూటల్ కు వచ్చే కస్టమర్లకు వార్చుతూన్నారని గుర్తించారు. ఈ మేరకు నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హెూటల్ కు రూ.15 వేల జరిమానా విధించారు. అదేవిధంగా బిర్యానీ దర్బార్ హెూటల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలను గుర్తించి ఆ హెూటల్ కు రూ.10వేల జరిమానా విధించారు. అదేవిధంగా హాట్ చిప్స్ అమ్మే దుకాణంలో ప్లాస్టిక్ కవర్లను గుర్తించి రూ.3వేల రూపాయల జరిమాన విధించారు.

# తాండూర్ మార్కెట్ కమిటీ కేటాయించిన స్థలం పరిశీలన



అక్షర విజేత, తాండూరు
శుక్రవారం తాండూర్ మార్కెట్ కమిటీ కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన తాసిల్దార్ తారా సింగ్‌మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ఐ బాలరాజ్ సర్వేయర్ శ్రీహరి తదితరులుమార్కెట్ కమిటీ 30 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు ఇందులో తాండకు చెందిన రైతులతో పాటు అంతారం చెందిన ముగ్గు రైతులకు చెందిన భూములు మార్కెట్ కమిటీ కేటాయించిన స్థలంలోకి రావడంతో వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతోనే పరిశీలన వచ్చినట్లు తాసిల్దార్ తారా సింగ్ పేర్కొన్నారు అటు రైతులకు ప్రభుత్వ భూమిని జీవనోపాధిపందేందుకు అసైన్డ్ పట్టాలు ఇచ్చారని కావున అట్టి రైతులకు ప్రభుత్వ స్థలాన్ని మరోచోట కేటాయిస్తామని పేర్కొన్నారు రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తామని తాసిల్దార్ పేర్కొన్నారు

# స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

## భారతదేశ మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్తకు ఘన ఇవాళ అర్పించిన గ్రామ శాఖ అధ్యక్షుడు గాదే కుమార్



అక్షర విజేత మహేశ్వరం
భారత దేశ మాజి ఉపప్రధాని సంఘ సంస్కార్త స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కందుకూరు ఎక్స్ రోడ్ దగ్గర గ్రామశాఖ అధ్యక్షులు గాదె కుమార్, ఆధ్వర్యంలో నివాళు లు అర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో....మండల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అజీజ్,మండల్ కో ఆర్డినేటర్ మొహమ్మద్ అఫ్జల్ బేగ్, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, ఎగ్గిడి జగదీష్,సాదపు వెంకటేష్ గౌడ్,వరికుప్పల బాబు,డిల్లి వెంకటేష్,కాకి సంతోష్ కుమార్,గాడేలా అనిల్ తదితరులు పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గాదె కుమార్ మాట్లాడుతూ, బాబుజీగా జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని ప్రధాని మోదీ నెరవేర్చారు అందెల శ్రీరాములు యాదవ్

**డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, జయంతి వేడుకల్లో పాల్గొన్న**

**అమ్మ పేరున ఒక మొక్కను నాటిన అందెల శ్రీరాములు యాదవ్**






అక్షర విజేత మహేశ్వరం
జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీజయంతి,సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమ్మ పేరున ఒక మొక్కనాటే కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్,పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీరాములు, కార్యాలయ ఆవరణలో అమ్మ పేరున మొక్కను నాటారు.. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, కలలుగన్న ప్రతి ఒక్క ఆశయాన్ని నెరవేస్తున్నటువంటి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కి ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా మోదీ, పిలుపుమేరకు యావత్ దేశం మొత్తం సంఘటితమై పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమంలో విధిగా ప్రతి ఒక్కరము ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి , బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ఏనుగు రాంరెడ్డి, తోట ప్రతాపరెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, రవి గౌడ్, జెనిగే శ్రీశైలం, నర్సింగ్ యాదవ్, కొండల్ యాదవ్, కృష్ణ యాదవ్, కుమార్ చారి, నిష్కాంత్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# సెంటర్ లైటింగ్ రోడ్డు పనులు ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సెంటర్ లైటింగ్ రోడ్డు పనులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని పిట్లం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రోడ్డు బాగుంటేనే ప్రజలకు వారి సౌకర్యార్థం గమ్మే స్థలాలకు చేరడానికి రోడ్లు బాగుంటేనే రాకపోకలకు ఇబ్బందులు తలెత్తవని గ్రహించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాడని అన్ని ప్రాంతాలలో ప్రజలకు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ,రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగా హనుమాన్లు, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బాలరాజ్, వెంకట్రామిరెడ్డి ,సూరత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యడ్లపాడు లో జాతీయ రహదారిసర్వీసు రోడ్డుపై ప్రమాదం.




అక్షర విజేత ఎడ్లపాడు
యడ్లపాడు: మండలంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్ల ప్రమాదం జరిగింది ఇరువురి కి గాయాలుఅందులో ఒకరికి తీవ్ర గాయాలు.ద్విచక్ర వాహనంపై టాటా ఏస్ ని వెనక నుండి ఢీకొన్నదని లారీ డ్రైవర్ వివరణ. బైక్ లోనుండి 500 నోట్ల కట్టలోనుండి రోడ్డుపై పడిన డబ్బులు. హైవే వాహన0 వారు డబ్బులు స్వాధీనం.క్షతగాత్రులు యడ్లపాడు వారేనని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# తొండేపి నారయ్యకు నివాళులర్పించిన శాసన శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత గణపవరం
చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరం గ్రామానికి చెందిన తొండేపి నారయ్య మృతి చెందడం జరిగింది, వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూలై 7,2024

## కోదాడలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



అక్షరవిజేత,కోదాడ :
పట్టణంలోని దుర్గాపురం సమీపంలో గల కేటీఎస్, రేస్ కాలేజ్ మధ్యలో ఖాళీ స్థలంలో విజయవాడ హైవే ను అనుకొని 70 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడి మృతదేహం కలకలం రేపుతుంది. కోదాడ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. చనిపోయిన వ్యక్తి తెల్లటి చొక్కా ధరించి కళ్ళజోడు పెట్టుకొని ఉన్నాడు. మృతుడికి సంబంధించిన వారు ఉంటే కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## సింగపూర్ లో తెలుగు యువకుడి మృతి



అక్షరవిజేత,కోదాడ :
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన చౌడవరపు పవన్ అనే యువకుడు నిన్న రాత్రి సింగపూర్ బీచ్లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. గత ఏడాదిన్నరగా సింగపూర్లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న పవన్ నిన్న బీచ్ లో శవమై తేలాడు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. బీచ్లో పవన్ మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు పాస్ పోర్ట్ సహాయంతో తోటి మిత్రులను విచారిస్తున్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు శోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి శ్రీనివాసరావు కోదాడలో పల్లి నూనె వ్యాపారం చేస్తుండగా, పెద్ద కుమారుడు లండన్లో ఉద్యోగం చేస్తున్నాడు. రెండు నెలల్లో మృతుడు పవన్ అమెరికాకు వెళ్లిపోవాల్సిన సమయంలో ఇలా జరగడం పట్ల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వం మృతదేహాన్ని త్వరగా ఇంటికి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

## ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి



అక్షరవిజేత,పాయకరావుపేట.
భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు, రాజకీయ దురంధరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా స్థానిక చిత్రమందర థియేటర్ వద్ద గల శ్రీ వీరాంజనేయ రిక్షా సంఘం సెంటర్ వద్ద నాయకులు సలికే గోవిందరావు, ఆరుగుల అప్పలకొండ, మంజులూరి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు తుమ్మలపల్లి కుమార్, సలికే గోవిందరావులు మాట్లాడుతూ... భారతదేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశ అభివృద్ధికి తోడ్పడిన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ కు భారత రత్న ఇవ్వాలని, అలాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్ని దళితవాడల్లో బాబూ జగజ్జీవన్ రామ్ పేరుపై గ్రంథాలయాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు తుమ్మలపల్లి లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు ఇందుగుపల్లి రమణ, మసురుప మని తల్లి, పిల్లి కృష్ణ, కాపారపు సత్యనారాయణ, మసురుప తలుపులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు కొత్త మార్కెట్ కమిటీలు సేవలు అందించాలి

### మార్కెట్ కమిటీ నూతన పాలక కమిటీలను అభినందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

### తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సాయిపూర్ బాల్రెడ్డి

### బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జీవన్గి






అక్షర విజేత, తాండూరు
తాండూర్ నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలక మండళ్లను ప్రభుత్వం నియమించింది. తాండూరు, బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలక మండళ్లను నియమించడంతో కమిటీల సభ్యులు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కొత్త పాలక కమిటీల చైర్మన్లు వైస్ చైర్మన్లు డైరెక్టర్లను (సభ్యులను) ఘనంగా సన్మానించారు. బషీరాబాద్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ రెడ్డి, వైస్ చైర్మన్ చందర్ నాయక్ తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిపురి బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ నర్సి రెడ్డి డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. దీంతో వీరు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్త పాలకవర్గాలు శనివారం తనను కలిసిన సందర్బంగా ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కొత్తగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలక మండలి సభ్యులు రైతులకు సేవలు అందించడంలో శ్రద్ధ చూపాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు.ఈ సంధర్బంగా చైర్మన్లు, పాలక వర్గ సభ్యులకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.
రైతులకు మేలు కలిగే లా సేవలు అందించాలికాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డికొత్త పాలకవర్గానికి అభినందనలు రైతులకు మేలు కలిగేలా వారికి సేవలు అందించాలని తాండూరు మార్కెట్ కమిటి కొత్త పాలకవర్గానికి తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. . మార్కెట్ కమిటి కొత్త చైర్మన్ సాయిపూర్ బాల్ రెడ్డి, డైరెక్టర్లు బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా శ్రీనివాస్ రెడ్డి చైర్మన్, డైరెక్టర్లను అభినందించి.. సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటి కొత్త పాలకవర్గం అంకిత భావంతో పనిచేయాలన్నారు. రైతుల అభివృద్ధి, వారికి వన్నె తెచ్చే సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు, యాలాల మండల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల పేరిట రాష్ట్రంలో భారీ కుంభకోణం: ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
తాము ఎంతోకాలంగా చెబుతున్నట్లు రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీల పేరిట భారీ కుంభకోణం జరిగిందని మరోసారి స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. మొన్న తన సొంత నియోజకవర్గం చిలకలూరిపేట, నిన్న మాజీ ముఖ్యమంత్రి సొంత జిల్లా, సొంత నియోజకవర్గం పులివెందులలో వెలుగుచూసిన అక్రమాలు అవినీతికొండలో చిన్నభాగం మాత్రమేనని నిప్పులు చెరిగారు. పేదలకు, పెత్తందార్లకు మధ్యపోరాటం అంటూ పేదల ఇళ్ల పేరిటనే వేల కోట్లు మేసేసిన ఘరానాదొంగ జగన్ అని ధ్వజమెత్తా రు ఆయన. వారి అయిదేళ్ల హయాంలో పేదలకు ఇళ్ళస్థలాలు పేరు చెప్పి జగన్ 11వేల కోట్లుకు పైగా ఖర్చు చేశారని, అందులో సింహభాగం వైకానేతల చేబుల్లోకే వెళ్లాయన్నారు ప్రత్తిపాటి. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో వెలుగుచూస్తోన్న అక్రమాలపై శనివారం ఒక పత్రికా ప్రకటన విడుద ల చేశారాయన. తమ నియోజకవర్గంలోని పసుమర్రు అనే చిన్న గ్రామంలోనే జగనన్న కాలనీల పేరిట సేకరించిన భూముల్లో కొట్టేసిన కమీషన్ రూ. 1. 16కోట్లను రైతుల ఫిర్యాదుతో అవినీతిమంత్రి తిరిగి చెల్లించారని, గుదేవారిపాలెంలో అలానే కోటికి పైగా వసూలు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఊరిలో వైకాపా నేతలు, అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ పెద్దలు పెద్దఎత్తున డబ్బు లు దండుకున్నారన్నారు ప్రత్తిపాటి. అవన్నీ తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లోనే జరిగాయని కింది నుంచి పై వరకు తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పంచుకుని పేదల ఉసురుపోసుకున్నారని మండిపడ్డారాయన. ఏ ఊరిలో ఎక్కడ జగనన్న కాలనీలు ఇవ్వాలో ముందు నిర్ణయించుకుని, ఆ విషయం స్థానిక రైతులకు చెప్పకుండా కారుచౌకగా బినామీల పేరిట భూములు కొనేసి, తిరిగి అవే భూములు ప్రభుత్వానికి మార్కెట్ రేట్లకు అమ్మి సొమ్ము చేసుకున్న ప్రబుద్ధులు వైకాపా దొంగలని తలంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదో ఇన్సైడర్ ట్రేడింగ్ స్థాయిలో చేశారని, వాటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేయించాలని కూడా ముఖ్యమంత్రిని కోరతామన్నారు. ప్రస్తుతం తమ ఎమ్మెల్సీ ఫిర్యాదు తో ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందులలో విచారణకు ఆదేశించారని, అదే రీతిలో రాష్ట్రం మొత్తం జగనన్న కాలనీల పేరిట దోచుకున్న వారి లెక్కలు తేల్చాలన్నారు. జగన్ ప్రభు త్వం జగనన్న లే అవుట్ల కోసం కొనుగోలు చేసిన భూముల్లో ప్రతి ఎకరానికి 30 నుంచి 60లక్షల వరకు వాళ్లు జేబుల్లో వేసుకున్నట్లు అనుమానాలన్నాయి, అవేగాక కాలనీల పేరు చెప్పి తమ సొంత స్థలాలు, పొలాలు పక్కన నుంచి రోడ్లు వేయించుకుని మరోరూపంలోనూ లబ్దిపొందారని, ఆ పాపాలన్నీ కడిగేయాల్సిన సమయం అసన్నమైందని స్పష్టం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

# అరట్లకోటలో ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి




అక్షరవిజేత,పాయకరావుపేట,
మండలంలోని అరట్లకోటలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ సి కోలనీలోని కమ్యూనిటీ హాలు వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల అధ్యక్షుడు కుందూరు కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల విధ్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందచేశారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. డప్పు కళాకారుల డప్పు వాయిద్యాలు అందరినీ అలరించాయి. ఈ సంధర్భంగా గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పులగపూరి అప్పలనర్స , టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల గణేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల బాబ్జీ, జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మేటి చరణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుందూరు అజయ్ ప్రశాంత్, నందిక రవికుమార్, అనంతరవు రాజు, నందిక వినయ్ కుమార్, ఆరుగుల జార్జి, మొయ్యేటి వీరబాబు, ఆరుగుల రాజు, గంపల గణేష్ , మొయ్యేటి వీరన్న, కుందూరు తాతారావు, నందిక సూరయ్య, ఎమ్మెల్యే అప్పారావు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.